# విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

మంగళవారం 05 నవంబరు 2024 8 పేజీలు

# కృష్ణాజిల్లా అభివృద్ధికి కృషి

## జిల్లా ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్

**విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం :** కృష్ణా జిల్లా అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, భీమా, వైద్య సేవలు శాఖ మంత్రి, కృష్ణాజిల్లా ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ జిల్లాపరిషత్ మీటింగ్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంక్షేమ పథకాలు అమలుచేస్తు మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ముఖ్యమంత్రి విజన్‌తో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఐటి సెక్టార్ని అభివృద్ధి చేసి ఉపాధి,ఉద్యోగ మార్గాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కృష్ణాజిల్లా మల్లపల్లి పారిశ్రామిక వాడను మోడల్ ఇండస్ట్రియల్ కారిడారుగా 1122 ఎకరాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యమన్నారు. జిల్లాలోని రోడ్లను గుంతలులేని రహదారులుగా చేసేందుకు రూ. 14.76 కోట్లతో 239 కిలో మీటర్ల పొడవైన 45 రోడ్లు డిసెంబరు లోగా పనులు పూర్తి చేసేలా చర్యలు -మిగతా 2 లో ...

### నిరుపయోగంగా ఉన్న భూములు

# పేదలకు పంచండి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు

**విశాలాంధ్ర-విజయవాడ:** రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న అన్యాక్రాంతమైన అన్ని రకాల ప్రభుత్వ భూములను అర్హులైన నిరుపేదలకు నివేశన స్థలాలకు, సాగు భూములకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లా కలెక్టర్‌లకు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిలాల సమితుల అధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించాని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించి సమస్యలను వివరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు -మిగతా 2 లో ...

# ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

## ఏఐఎస్ఎఫ్ నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులుగా కాసా గోపికృష్ణ, ప్రతికంఠం కిరణ్ ఎన్నిక

**విశాలాంధ్ర-నరసరావుపేట :** నరసరావుపేట పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నరసరావుపేట నియోజకవర్గ నిర్మాణ మహాసభ జరిగింది. ఈ మహాసభకి ముఖ్య అతిధిలుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్‌జీ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా నాయకులు నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగా సమస్యలు పరిష్కారం విద్యార్థుల పోరాటం వల్లే జరుగుతుందని, దేశ స్వాతంత్రంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, 89 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని పోరాటాలు కొనసాగిస్తూనే ఉందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన -మిగతా 2 లో ...

### సూపర్ సిక్స్ అమలులో

# దాటవేత తగదు

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** సీఎం చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా దాటవేస్తున్నారని, సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర హామీలను తక్షణమే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(బీకేఎంయూ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా సమితి ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గుంటూరు కలెక్టరేట్ శంకరన్ హాలులో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో డీఆర్వోకు -మిగతా 2 లో ...

### సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో

# వార్డెన్లను నియమించాలి

## ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి యశ్వంత్

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** గుంటూరు జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పూర్తిస్థాయి వార్డెన్‌లను నియమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ అనేక సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో పూర్తిస్థాయిలో రెగ్యులర్ వార్డెన్స్ లేరని, ఒక చోట ఉద్యోగం చేయవలసిన వార్డెన్, మరొక చోట ఇన్‌చార్జ్ వార్డెన్‌గా విధులు -మిగతా 2 లో ...

# పెట్టుబడి సాయం అందించాలి

**విశాలాంధ్ర-తాడికొండ :** సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ కోరారు. ఈ మేరకు సోమవారం గుంటూరు రూరల్ గ్రామాలైన జొన్నలగడ్డ, అడవితక్కెలపాడు,

గొర్లవానిపాలెం, తాడికొండ మండలం ఫణిదం, దామరపల్లి, పొన్నెకల్లు, తాడికొండ గ్రామాలలో గ్రామ సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ అయిపోయి రబీ సీజన్ ప్రారంభమైన రైతులకు పెట్టుబడి సాయం అందలేదని విమర్శించారు. అలాగే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. పలుచోట్ల సీపీఐ తాడికొండ నియోజకవర్గ నాయకులు ముప్పాళ్ళ శివశంకరరావు, రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు, కె.పూర్ణ, ఆర్.శంకర్‌రావు, రేపూడి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## కృష్ణాజిల్లా అభివృద్ధికి కృషి

తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులు మచిలీపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తయ్యేలా ప్రణాళిక చేసుకోవాలని, మరల నెల రోజుల్లో ఒకసారి అన్ని శాఖలను సమీక్షిస్తామన్నారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు 94 శాతం మాండేట్ ఇచ్చారని, సుపరిపాలన, గుడ్ గవర్నెన్స్ అందించాలని ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ వివిధ శాఖల అభివృద్ధిపై పిపిటి ప్రజెంట్ చేశారు. ఈ సమావేశం మినిట్స్ రికార్డ్ చేసి ఆయా శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం అన్ని శాఖల ఇంజనీరింగ్ విభాగాలతో సమావేశం నిర్వహించి సమీక్షిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ డిఆర్ఓ శ్రీదేవి, జెడ్పీ సీఈఓ కన్నమనాయుడు, వివిధ శాఖల అధికారులు, ఆర్డీఓలు పాల్గొన్నారు.

### నిరుపయోగంగా ఉన్న భూములు పేదలకు పంచండి

నిరుపయోగంగా ఉన్న భూములను పేదలకు ఇవ్వాలని కోరారు. వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రక్రియ అక్టోబరు 31 దీపావళి రోజు ప్రారంభమైయిందని, మిగిలిన అన్ని హామీల అమలుకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ సంఘం నాయకులను హామీ ఇచ్చారని కోటేశ్వరరావు తెలిపారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లి దీవెన పేరుతో ఇస్తామన్న రూ.15వేలు, మహిళలకు ఉచిత ప్రయాణం, యువతకు రూ.20లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం, ప్రతి మహిళలకు నెలకి రూ.1500 (19 నుంచి 59 సంవత్సరాల వస్సు వారికి) ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి కుళాయి కనెక్షన్, పేదలను సంపన్నులుగా మార్చే విధంగా పీపీపీ పథకాలు, స్వయం సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ.3లక్షలు నుంచి రూ.10లక్షల వరకు పెంపుదలకు, పశువులు కొనుగోళ్లు, దాణా, మందులు కొనుగోళ్ళపై సబ్సిడీలు, ఇన్సూరెన్స్ సౌకర్యం, గోశాలల ఏర్పాటు, పశువుల మేత కోసం బంజరు భూముల కేటాయింపు, వ్యవసాయ కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అవసరమైన సంక్షేమ పథకాలు అమలు తదితర ప్రధాన సమస్యలకు సంబంధించి వినతి పత్రాన్ని సమర్పించినట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉప్పె నరసింహారావు, చిలుకూరి వెంకటేశ్వరరావు, సంఘ రాష్ట్ర నాయకులు షేక్ నాగులు మీరా, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సమాఖ్య నాయకులు భూక్యా దేశ్యా, అజ్మీర బాలాజీ, ముగ్గురాళ్ల నాగేశు, భుక్యా గోపి, రావూరి నాగేశ్వరరావు, ఇస్లావతు బాలమ్మ, తుపాకుల ఆదెమ్మ, ఇస్లావతు హూనా, బాణావతు శివ భూక్యా అమ్మియ, ఇండ్ల పుల్లారావు, తదితరులు నాయకత్వం వహించగా పెద్ద సంఖ్యలో గిరిజన మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

### ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

జాతీయ విద్యా విధానాం వలన అనేక మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమవుతున్నారని, ఈ విధానానికి వ్యతిరేకంగా వినుకొండ నియోజకవర్గంలో పోరాటాలు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో సుమారుగా 70 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు జీవో నెంబర్ 77 వలన ఉన్నత పీజీ విద్యకు దూరమవుతున్నారని, గతంలో యువగళం పాదయాత్రలో నేడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ జీవో నెం. 77ను రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట మీద నిలబడి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మటిక్ చార్జీలను విడుదల చేయాలన్నారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కాసా గోపీకృష్ణ, ప్రతికంఠం కిరణ్‌లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

### సూపర్ సిక్స్ అమలులో దాటవేత తగదు

అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలైన స్కూల్‌కి వెళ్ళే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు, మహిళలకు ఉచిత ఉచిత బస్సు ప్రయాణం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకి ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం, ప్రతి మహిళకి నెలకి రూ. 1500లు, ఇంటింటికి రక్షిత త్రాగునీరు, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, పేదలను సంపన్నులను చేసే దిశగా పీపీపీ పథకాలు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంపు, పశువుల కొనుగోలు దానా మందు కొనుగోలుపై సబ్సిడీలు ఇన్సూరెన్స్ సౌకర్యం గోకులాలు ఏర్పాటు, పశువుల మేత కోసం బంజరు భూములు కేటాయింపు, వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాయితీలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రంకొండ సత్యానందం, షేక్ గౌస్, ఖమ్మంపాటి దేవుని దయ, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తక్షణమే పెట్టుబడి సాయం చేయాలి : జమలయ్య డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం మేరకు తక్షణమే రైతులు, కౌలురైతులకు పెట్టుబడి సాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఆందోళనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కవులూరు గ్రామ సచివాలయం వద్ద రైతులు ఆందోళ నిర్వహించి గ్రామ సచివాలయ ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జమలయ్య మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20వేలు పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారన్నారు. ఖరీఫ్ సీజన్ పూర్తయి రబీ ప్రారంభమైనా ఇంతవరకు పెట్టుబడి సాయం రైతాంగానికి అందించడంలో తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వాల విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబం సుమారు రూ-2.45 లక్షల అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. వీరికి అందిన పరిహారం నామ మాత్రమే అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను రద్దు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ లో రాయలసీమ జిల్లాలో కరువు మరో వైపు కోస్తా జిల్లాలో వరదలు వల్ల లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగం పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తుందని వెంటనే నిధులు విడుదల చేసి రైతులు, కౌలురైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం గత ఐదు సంవత్సరాలుగా అటుకెక్కిందని ఈ దశలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టాలని, వెనుకబడి ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలతో పాటు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను రాబోయే బడ్జెట్ లో కేటాయించి సాగునీటి రంగ అభివృద్ధికి తోడ్పాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 40వేలకు పైగా ఉన్న చెరువులు ఉన్నాయని, ఉత్తరాంధ్ర జిల్లాలో అత్యధిక 21 వేలకు పైగా చెరువులు ఉన్నాయని గత అనేక సంవత్సరాలుగా చెరువులు ఆక్రమణలకు గురై కనీసం మరమ్మత్తులకు నోచుకోలేదని చెరువుల పునరుజ్జీవనానికి దృష్టి సారించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో పలు జిల్లాల్లో సెజ్‌ల పేరుతో పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించనందున ఆ భూములను తిరిగి రైతాంగానికి అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రబీ సీజన్‌లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిటికీ పంటల భీమా ప్రీమియంను ప్రభుత్వమే భరించి రైతులను ఆదుకోవాలని కోరారు. రబీలోనైనా కౌలురైతులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం షూరిటీ లేని పంట రుణాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కౌలురైతుల సంఘం అధ్యక్షులు బుద్ది రమేష్, రైతు నాయకులు గరిమెళ్ళ శంకర్రావు, బొర్ర బాబురావు, జె.ప్రసాదరావు, గరికపాటి రవి, గరిమెళ్ళ సాంబశివరావు, జి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

### సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో
## వార్డెన్లను నియమించాలి

నిర్వహిస్తున్నారని అన్నారు. దీంతో హాస్టల్స్‌లోని విద్యార్థులకు ఏమి జరిగినా పట్టించుకునే నాథుడు లేరని అన్నారు. రెండు చోట్ల ఇన్‌చార్జ్ వార్డెన్‌గా ఉండి, హాస్టల్‌లోని విద్యార్థులకు అందుబాటులో లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని చెప్పారు. ఒకపక్క జిల్లా సోషల్ వెల్ఫేర్ కార్యాలయంలో దాదాపు ముగ్గురు పైగా వార్డెన్స్ కార్యాలయ పనిచేస్తున్నారని, తక్షణమే వారికి పూర్తిస్థాయి వార్డెన్స్‌గా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రభుత్వ వసతి గృహాల్లో పూర్తిస్థాయి రెగ్యులర్ వార్డెన్స్‌ను నియమించి, విద్యార్థులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు జి.సాయి, ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు డేవిడ్, నగర నాయకులు గౌతమ్, ప్రసన్న తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

### వృద్ధులకు భోజనాలు పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ ఆధ్వర్యంలో హోమి యోపతి వైద్య నిపుణులు వారణాసి గాయత్రి ప్రసాద్ కుమారుడు మురళీకృష్ణప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు భోజనాలు అందజేశారు. సోమవారం స్థానిక బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగ మిత్ర కె.డి.వి.ఎన్ శ్రీనివాస్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కోశాధికారి కొత్త సుబ్బారావు, నవభారత్ ఖాదీస్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, జాజుల మునీంద్ర, మాకుల సత్యం, కుంభం నాగమణి, జి.ఈశ్వరి, జాజుల తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు 78 ఫిర్యాదులు'

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 78 ఫిర్యాదులు అందాయి. సోమవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎస్వీరాజశేఖరబాబు ఆదేశాల మేరకు డీసీపీలు కె.ఉమామహేశ్వరరావు, ఏడీసీపీ ఉదయరాణి, క్రైమ్ డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి నాయుడు బాధితుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. నగదు లావాదేవీలకు సంబంధించినవి 11, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు 13, భూవివాదాలకు 1, వివిధ మోసాలకు 29, వేధింపులకు 12, దొంగతనాలకు 02, సైబర్ నేరాలకు 01, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలకు 09, మొత్తం 78 ఫిర్యాదులను స్వీకరించారు.

## యాదవ కళ్యాణ మండపానికి రూ.1.30 కోట్లు : ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై చిత్తశుద్ధితో ఉందని, కేంద్రప్రభుత్వ నిధులతో మచిలీపట్నంలో మురుగునీటి నిర్వహణ పనులకు నిధులు మంజూరు చేయిస్తామని, బందరులో అంబేద్కర్ నాలెడ్జి పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కృష్ణాజిల్లా మచిలీపట్టణంలోని బలరామునిపేట నందు యాదవ కళ్యాణ మండపం నిర్మాణం నిమిత్తం ఇండియన్ ఆయిల్ కంపెనీ నుండి రూ. 50 లక్షలు, ఎన్ హెచ్ పి సి లిమిటెడ్ నుండి రూ. 55 లక్షలు మొత్తం కోటి ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు, వీటికి తోడుగా ఎంపి ల్యాడ్స్ నిధులు నుండి రూ. 25 లక్షలు మొత్తం ఒక కోటి ముప్పై లక్షల రూపాయల వ్యయంతో యాదవుల కోసం కళ్యాణ మండపం నిర్మించడానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం యాదవుల సమక్షంలో జరగడం చాలా ఆనందంగా ఉందని ఎంపి బాలశౌరి పేర్కొన్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని యాదవుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఎంపి ఒక ప్రకటనలో తెలిపారు. మన అందరి ఆరాధ్య దైవం యదువంశీ అయిన శ్రీకృష్ణుని పేరును కళ్యాణ మండపానికి పెట్టాలని సూచించగా హర్ష ధ్వానాలతో అందరూ స్వాగతించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అనగా పామర్రు, అవనిగడ్డ, పెడన, గుడివాడ,పెనమలూరు, గన్నవరంలలో వివిధ వర్గాల అవసరాల నిమిత్తం కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేయడం జరిగిందని అన్నీ త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని, ఈ కళ్యాణ మండపం కూడా వచ్చే ఏడాది కాలంలో నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఎంతో కాలంగా యాదవ కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎంపి బాలశౌరి కృషి వలన నిధులు మంజూరు కావడం వారి విశాల హృదయానికి నిదర్శ నమని యాదవ నాయకులు పేర్కొన్నారు. భవన నిర్మాణం కోసం కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర, హౌసింగ్ మంత్రి కొలుసు పార్థసారథి, మాజీ ఎంపి, ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ, రావి వెంకటేశ్వర రావు, స్థానిక ప్రజా ప్రతినిదులు, కార్యకర్తలు, యాదవ సోదరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: ఖరీఫ్ సీజన్లో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారని, రబి సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్నారని, దశలో మీరు ప్రకటించిన రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం ఇచ్చి ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి చుండూరు సుబ్బారావు కోరారు. ఈ సందర్భంగా నందిగామ మండలం రామిరెడ్డిపల్లి గ్రామ సచివాలయ సెక్రెటరీ కి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు 20 వేల పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై సుమారు రెండు లక్షల 45 వేల రూపాయలు ఉందని అన్నారు. రైతులకు అవసరమైన యూరియా, అమ్మోనియా, సల్ఫేట్ క్రూడ్ ఆయిల్, కోల్తార్ వాష్ ఆయిల్ గ్యాస్ తదితర ఉత్పత్తులను ఒక్కో ఫ్యాక్టరీ అందిస్తూ దేశ ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని ఇటువంటి ప్రయోజనకరమైన ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకించాలని వారు కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో జిల్లాల్లో సెజ్‌ల పేరుతో పరిశ్రమలు ప్రాజెక్టుల కోసం రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించనందున ఆ భూములు తిరిగి రైతాంగానికి అప్పగించాలని కోరారు. రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా సొమ్ము ప్రభుత్వం భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నందిగామ నియోజకవర్గం సహాయ కార్యదర్శి కట్టా చామంతి, గ్రామ రైతులు వీరమాచి నేని నాగమల్లి, వీరమాచినేని కృష్ణ, వెలిశల రామకృష్ణ, బోడెంపూడి నరసింహారావు, దర్శనాల చిన్నబ్బాయి, తల్లికంటి ఏసు, రైతులు పాల్గొన్నారు.

**ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందించాలి.**

రైతులకు కూటమి ప్రభుత్వం వెంటనే పెట్టుబడి సాయం అందించాలని సీపీఐ నాయకులు చందర్లపాడు మండలం విప్పంతలపాడు సచివాలయ కార్యదర్శి లోకేశ్వరికి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి షేక్ బాబు, అఖిలభారత యువజన సమైక్య నాయకులు కంభంపల్లిగురిలు రైతు సంఘ సమావేశంలో వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారని వెంటనే సాయం ప్రకటించాలని కోరారు. రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా సొమ్ము ప్రభుత్వం మే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు షేక్ బషీర్, షేక్ మీరు, నందిగామ మండలం పార్టీ కార్యదర్శి మన్నే హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమమద్యంపై పోలీసుల ఉక్కుపాదం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- అక్రమ మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తులపై బంటుమిల్లి పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామానికి చెందిన నడకుదుటి కృష్ణ వద్ద 27 మద్యం సీసాలను అక్రమంగా కలిగి ఉన్నందున అతనిని బంటుమిల్లి గ్రామంలో పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకుని అతని దగ్గర నుంచి 27 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు.

## అర్జీ సమస్యపై స్పష్టతతో పరిష్కారం చూపండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై పూర్తి స్పష్టతతో పరిష్కరించినప్పుడే ఆర్జీదారులు సంతృప్తి చెందడంతో పాటు అర్జీలు పునరావృతమయ్యే అవకాశం ఉండదని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా.నిధిమీనా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యపై స్పష్టత కలిగినప్పుడు అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించగలుగుతారన్నారు. అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, పారదర్శకత, నిబంధనలను పాటిస్తూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి స్పష్టతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాసరావు, డీఎం అండ్ హెచ్‌వో ఎం.సుహాసిని, సివిల్ సప్లయి డీఎం టీ.సతీష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పీ.బాలాజీకుమార్, గ్రామ, వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి పీ.జ్యోతి, డా.ఎన్టీఆర్ హెల్త్ కేర్ ట్రస్ట్ కో-ఆర్డినేటర్ డా.జే.సుమన్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సత్వర పరిష్కారమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ముఖ్య లక్ష్యమని నగరపాలక సంస్థ కమిషనర్ అధికారులు పేర్కొన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం మేరకు అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 14 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ డాక్టర్ బీ.చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ జీ.సృజన, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబుశ్రీనివాస్, ఎస్ఈలు పీ.సత్యనారాయణ, పీ.సత్యకుమారి, హార్టికల్చర్ డీడీ రామ్మోహన్, డీఎఫ్ఓ మాల్యాద్రి, ఎస్టేట్ ఆఫీసర్ టీ.శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బీఎస్ఎన్.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బందర్ రోడ్డులో ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): బందర్ రోడ్డుపై హాకర్స్ రోడ్డును అక్రమించి వ్యాపారాలు చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని అక్రమణలను తొలగించారు. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీసీపీ కృష్ణమూర్తి నాయుడు, ఏడీసీపీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ యు.రామారావు వారి సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆటోనగర్ గేట్ వరకు బందరురోడ్డు వెంబడి ఉన్న అక్రమణలను తొలగించారు. అనంతరం హాకర్స్‌కు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు.

## మేకల డేవిడ్‌కి దోనేపూడి పరామర్శ

విశాలాంధ్ర-విజయవాడ: తీవ్ర అనారోగ్యానికి గురై స్థానిక హాస్పటల్లో చికిత్స పొందుతున్న కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్‌ని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. డేవిడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని డేవిడ్‌కి సూచించారు. దోనేపూడి వెంట సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుట్టి రాయప్ప, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు ఉన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేలా చూడండి

**ఎంపీ కేశినేని చిన్నికి మహిళా సమాఖ్య వినతి**

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కు వినతి పత్రం అందజేశారు. చట్టసభల లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు సంబంధించి 1996 అప్పటి యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిందని, సీపీఐ పార్లమెంట్ సభ్యులు గీత ముఖర్జీ నేతృత్వంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ అధ్యయనం చేసి ఏడు సిఫారసులను చేసిందన్నారు. అంటే దాదాపు 30 సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు బిల్లు ఆమోదం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం మొదటిసారి ఎన్నికల అప్పుడు గెలిస్తే వెంటనే మహిళా బిల్లు ఆమోదిస్తామని చెప్పడం జరిగిందని, గెలిచిన తర్వాత అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. నవంబర్లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.హెచ్. దుర్గా కోటేశ్వరరావు, బంక ఝాన్సీ లక్ష్మీ, విజయవాడ నగర అధ్యక్షులు ఓర్స్ భారతి, నగర సహాయ కార్యదర్శి నీలాపు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## రక్షణ కల్పించండి : భూమిక శ్రీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రేమ పెళ్లి చేసుకున్న తనకు తల్లిదండ్రులు నుంచి రక్షణ కల్పించాలని సరిదే భూమిక శ్రీ కోరారు. సోమవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజమహేంద్రవరం రాజేంద్ర నగర్ కు చెందిన తాను అదే ప్రాంతానికి చెందిన పెనుమచ్చల హరిప్రసాద్‌తో కొంతకాలంగా ప్రేమించుకుంటున్నామని తెలిపారు. విషయం తెలుసుకున్న తమ తల్లిదండ్రులు మూడు సంవత్సరాల క్రితం హరిప్రసాద్ పై కేసులు పెట్టి జైలుకు పంపారని తెలిపారు. ఈ క్రమంలో అక్టోబర్ 29వ తేదీన ఏలూరులోని బహుజన సేన కార్యాలయంలో బౌద్ధ ధర్మ హిందూ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం సామాజిక సమతా వివాహం చేసుకున్నామని తెలిపారు. నాటి నుంచి తామిద్దరినీ చంపేస్తామని తమ తలిదండ్రులు బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దయచేసి మా ఇద్దరినీ వేరు చేయొద్దని కోరుకుంటున్నామన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారులు, పోలీస్ శాఖ వారు స్పందించి మాకూ రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పెనుమచ్చల హరిప్రసాద్, గుత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## అధ్వానంగా ఉన్న రోడ్లు బాగుచేయండి

**మేయర్ ప్రాతినిధ్యం వహించే డివిజనులో అస్తవ్యస్తంగా రహదారులు**

**సర్కిల్-1 ఎదుట సీపీఐ ధర్నాలో జి.కోటేశ్వరరావు**

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నగర పాలకులు, అధికారులు పన్నులు వసూలుపై చూపే శ్రద్ధ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టడం లేదని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. స్థానిక పాతబస్తి చిట్టినగర్ పరిధిలోని టేనర్ పేట ప్రాంతంలో 46, 47 డివిజన్లను అనుసంధానం చేసే ప్రధాన రహదారి పునఃనిర్మాణం పనులు పూర్తి చేయాలని, తాగునీటి ఎద్దడిని నివారించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం సర్కిల్-1 కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏడాది కిందట తాగునీటి పైపు లైన్ల ఏర్పాటు కోసం టేనర్ పేట అడ్డ రోడ్ తవ్వ వదిలేశారని చెప్పారు. రెండు డివిజన్లను అనుసంధానం చేసే ఈ రహదారి అధ్వాన్నంగా ఉండటంతో తరచూ వాహనచోదకులు ప్రమాదాల బారినపడుతున్నారని చెప్పారు. గతంలో తాము ఆందోళన చేయడంతో ఎన్నికల ముందు మమ.. అనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుడమేరు వరద వల్ల ఆ మట్టి కొట్టుకుపోయి గోతులు ఏర్పడి అత్యంత ప్రమాదకరంగా ఈ రోడ్డు మారిందని చెప్పారు. స్వయంగా మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజనులోనే రోడ్డు ఇలా ఉండటం దురదృష్టకరమని అన్నారు. తక్షణమే రహదారి మరమ్మత్తులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

**నవంబరులో నీటి ఎద్దడి సిగ్గు చేటు**

సాధారణంగా వేసవికాలంలో తాగునీటి ఎద్దడి వస్తుందని... కానీ విజయవాడ నగరంలో కృష్ణానదికి, హెడ్ వాటర్ వర్క్స్ కు కూతవేటు దూరంలో ఉన్న టేనర్ పేట నుంచి భీమనవారిపేట వరకు ఉన్న ప్రాంతాల్లో నవంబరులోనే తాగునీటి ఎద్దడి రావడం సిగ్గు చేటని జి.కోటేశ్వరరావు విమర్శించారు. ఈ ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. తక్షణమే కార్పొరేషన్ అధికారులు స్పందించి తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని అనంతరం సర్కిల్ -1 కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, కొట్టు రమణరావు, సీపీఐ మాజీ కార్పొరేటర్ డీవీ.రమణబాబు, సీనియర్ పార్టీ నాయకులు ఆర్.యాకోబు, 46వ డివిజన్ కార్యదర్శి కే.శివయ్య, 48వ డివిజన్ కార్యదర్శి కే.వెంకటేశ్వరరావు, స్థానిక పార్టీ నాయకులు ఎస్‌కే.నజీర్, ఎస్‌కే.అమీర్, ఎస్‌కే.అల్లాభక్షు, ఎస్‌కే.బోడే మస్తాన్, పేరం వెంకటేశ్వరరావు, పి.సోమేశ్వరరావు, ఏ.వెంకటేశ్వరరావు, ఎన్.సూరిబాబు, ఆర్.అనసూయ, మహిళా సమాఖ్య నాయకులు చింతాడ పార్వతీ, దుర్గాశి రమణమ్మ, రత్నశేఖర్, శ్రీను, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి పెట్టుబడి సాయం చేయాలి

**ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామరావు**

విశాలాంధ్ర-చల్లపల్లి : వ్యవసాయానికి పెట్టుబడి సహాయం రూ.20 వేలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామరావు డిమాండ్ చేసారు. ఈ మేరకు అవనిగడ్డ నియోజకవర్గంలోని గ్రామ సచివాలయాల్లో రైతులతో కలిసి వినతి పత్రాలను సమర్పించారు. చల్లపల్లి మండల పరిధిలోని వక్కలగడ్డ గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20వేలు పెట్టుబడిసాయం చేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. అధికారం చేపట్టిన తర్వాత రైతులకు సాయం చేసేందుకు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయడంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వ విధానాలతో మన రాష్ట్రంలో ప్రతి రైతుకుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రుణ భారం పడిందని పేర్కొన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి తాండవిస్తుంటే మరో పక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఖరీఫ్ సీజన్లో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసిందని, రబీ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడికోసం ఎదురుచూస్తున్న దశలో ప్రభుత్వం ప్రకటించిన రైతుకు 20 వేల రూపాయల పెట్టుబడిసాయం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గత 5 సంవత్సరాలుగా అటకెక్కిందని, వెనకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలతోపాటు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్లో కేటాయించి సాగునీటిరంగ అభివృద్ధికి తోడ్పడగలని కోరారు. ప్రస్తుత రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, రైతు నాయకులు హనుమానుల సాయి బాబు, సిపిఐ నాయకులు మల్లుపెద్ది లెనిన్, కొల్లూరి శ్రీధర్, దాసరి గోపాల కృష్ణ, ఆర్ ఎం పి శేషు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కేసరపల్లిలోని వెటర్నరీ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కల్పించారు. గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వాసా పెద్దిరాజు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించి, ప్రమాదాలు నివారించడంలో అవగాహన కల్పించారు. వాహన దారులు ట్రాఫిక్ సిగ్నల్స్, హెల్మెట్‌ధారణ, సీట్‌బెల్ట్ వినియోగం వంటి అంశాలను పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కీలక అంశంగా మారింది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఎన్‌సిసి విద్యార్థులు మరియు కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ పంటకు నీరు ఇవ్వాలి : బూరగడ్డ వేదవ్యాస్

విశాలాంధ్ర-బంటుమిల్లి :- పెడన నియోజవర్గానికి రెండో పంటకు నీరివ్వాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. కొన్ని సంవత్సరాలుగా ధాల్వా లేకపోవడం వల్ల పొలాలు చౌడు బారాయని అని అన్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా తీర ప్రాంతమైన బంటుమిల్లి కృత్తివెన్ను ప్రాంతాలకు దాళ్వా అవసరం తప్పనిసరిగా ఉందన్నారు. గతంలో తాను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు రిజర్వాయర్లలో నీరు తక్కువగా ఉన్నప్పటికీ దాల్వాను మంజూరు చేయించానని వ్యాస్ తెలిపారు.కొన్ని ప్రాంతాల్లో అపరాలు పండే అవకాశం లేదని ఫలితంగా రైతులు రెండవ పంట నుంచి వచ్చే ఆదాయాన్ని కోల్పోతున్నారని బూరగడ్డ చెప్పారు. ఈ విషయాన్ని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. జిల్లా అధికారులు కూడా సముచిత నిర్ణయం తీసుకుని నియోజవర్గ రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు. ఎలాగూ తాగునీటి కోసం రెండు మూడు సార్లు నీటిని విడుదల చేయవలసిన అవసరం ఉందని తెలిపారు .

## టీడీపీ శాశ్వత సభ్యతం తీసుకున్న నేతలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, భూగర్భ గనులు శాఖ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మచిలీపట్నం నగరానికి చెందిన మరో నలుగురు టీడీపీ నాయకులు రూ.లక్ష టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సోమవారం మచిలీపట్నంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రతో పాటు టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్, పార్టీ నాయకులు గొర్రెపాటి శ్రీనివాస్ చంద్ కూడా ఈ సందర్భంగా రూ.లక్ష శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి, కుటుంబ సభ్యులు, మచిలీపట్నం, కృష్ణాజిల్లాకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ నిరంతర కృషి

**ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పీక ఇమ్మానుయేలు**

విశాలాంధ్ర-మచిలీపట్నం (కంకిపాడు) : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నిరంతరం కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షుడు పీక ఇమ్మానుయేలు అన్నారు. మండలంలోని కంకిపాడు, తెన్నేరు, మంతెన, ఉప్పులూరు, పునాదిపాడు గ్రామాలలో సోమవారం ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేయాలని, మధ్యంతర భృతి(ఐ.ఆర్) 35శాతం వెంటనే ప్రకటించాలని, 117 జీవో రద్దు చేయాలని, సీపీఎస్ ఏపి జీఎల్ఐసీలకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం ఈ నెల 6వ తేదీతో ముగిస్తుందని, ఉపాధ్యాయులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ ఏ శ్రీనివాస మూర్తి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీ సురేష్ బాబు, టీ సాంబశివరావు, టీచర్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఐ నాగేశ్వరరావు, నాయకులు, పాల్గొన్నారు.

# మారని రహదారి దుస్థితి

**ఆక్రమణలకు అనువుగా డివైడర్ కూల్చివేత**

విశాలాంధ్ర-విస్సన్నపేట : రాష్ట్రంలోని రహదారులన్నింటికీ మహర్దశ చేకూరుస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ప్రకటనలు గుప్పిస్తోంది. తిరువూరు నియోజకవర్గంలోనే అతిపెద్ద పంచాయతీగా ఉన్న విస్సన్నపేటలో రాకపోకలకు ఆటంకం కలుగనీయమంటూ నిత్యం హడావిడి చేస్తున్న పోలీసుశాఖ. ఇంతా చేసినా పోలీస్‌స్టేషన్‌కు సమీపంలోనే ఆర్అండ్‌బి రహదారి ఆక్రమణల పాలై, ఇరుకుగా మారటం, ఇరుగ్గా మారిందనే నెపంతో రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను తొలగించే ప్రయత్నాలు చేయటం జరిగినా, అధికారులు కన్నెత్తి చూడకపోవటం విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే...విస్సన్నపేట నుంచి మైలవరం మీదుగా విజయవాడ వెళ్లే ఆర్అండ్‌బి ప్రధాన రహదారి స్థానిక పోలీస్‌స్టేషన్ పక్కనే ఉంది. ఈ రహదారికి ఇరువైపులా ఆక్రమించి, దుకాణాల నిర్మాణం చేసి, చిరువ్యాపారుల నుంచి పెద్దమొత్తం అద్దెల వసూళ్లు జరుగుతోంది. పోలీస్‌స్టేషన్ ప్రహరీని ఆనుకుని ఉన్న ఒక బస్‌షెల్టర్ సైతం సగభాగాన్ని దుకాణ సముదాయంగా మార్చివేశారు. ఆక్రమణల కారణంగా ఇరుగ్గా మారి లారీలు, ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవ్వటంతో కొందరు వ్యక్తులు కొద్దిరోజుల క్రితం రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను కూల్చే ప్రయత్నం చేశారు. గ్రామస్తులు, కొందరు ప్రజాప్రతినిధుల నుంచి ఫిర్యాదులు అందటంతో సగం కూల్చిన డివైడర్‌ను అలా వదలివేశారు. ఆక్రమణలతో కుంచించుకుపోయిన రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను సైతం దుకాణంగా మార్చి వ్యాపారాలు ఆరంభించారు. ఇక్కడ ఇంత జరుగుతుండగానే రాష్ట్రప్రభుత్వం ఈ రహదారిని పెద్దఎత్తున అభివృద్ధి చేస్తామంటూ ఒక వైపు ఆదేశాలివ్వగా, రహదారులు, భవనాల శాఖ అధికారులు ఈ ప్రాంతాన్ని కనీసం కన్నెత్తి చూడకపోవటం విశేషం.

## రీసర్వే సభలో 90 అర్జీలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని ఈదుల మద్దాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గతంలో చేసిన రీ సర్వే పై గ్రామసభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు గతంలో చేసిన రిసర్వేలో తప్పులు, లోపాలు ఉన్నాయని వాటిని సరిచేయవలసినదిగా 90 అర్జీలను మండల రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ సుందరరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ వంగర హిమబిందు, వీఆర్వో రాజాబాబు, గ్రామ సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తప్పులు సరిచేసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి : రీ సర్వేలో పొరపాట్లు సరిదిద్దుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని మీ గ్రామాలకు వచ్చిన అధికారులకు జరిగిన పొరపాట్లు తెలిపితే సరిచేసు కోవచ్చని సర్వేయర్ ఏ కిశోర్ సూచించారు. మండలంలోని పెదపూడి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తాతా రజని అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలో దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కె.బి రాజేంద్రప్రసాద్, సచివాలయ సర్వేయర్ చంద్రదీప్తి, సర్వేయర్లుఎం ఆంజనేయులు (కూచిపూడి), ఆలీమ్ (మొవ్వ-1), బి. రామ శివప్రసాద్ (పెడసనగల్లు) రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ వనరుల తయారీపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కాజలో సోమవారం ప్రకృతి వ్యవసాయ వనరుల తయారీపై అభ్యుదయ రైతు, ఎన్. పి. ఎం. నిర్వాహకులు పేకేటిసీతారామిరెడ్డి అవగాహన కల్పించారు. పైరులను ఆశించేపురుగులు, తెగుళ్లు నివారణకు తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామిరెడ్డి కె వి కె సైంటిస్ట్ వెంకటలక్ష్మి, ఏడిఏపిఎం నాగమల్లేశ్వరి, ఎన్ ఎఫ్ ఎస్ లు సాయినాథ్, గంగరాజు ఎం.టి.బి. రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## బస్ పాస్‌ల పంపిణీ

విశాలాంధ్ర-ఘంటసాల: గోగినేనిపాలెం జెడ్పీ పాఠశాలలో ఆరు నుండి పదవ తరగతి వరకు చదువుతున్న సుమారు వందమంది విద్యార్థినీ విద్యార్థులకు, ఆర్టీసీ అవనిగడ్డ డిపో వారు సరఫరా చేసిన ఉచిత బస్ పాస్‌లను, హెచ్ఎం తమ్మన వేణుగోపాలరావు ఇచ్చారు.

## చిడేపూడిలో ఇసుక క్వారీకి అనుమతి ఇవ్వద్దు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం వెలివోలు పంచాయతీ పరిధిలోని చిడేపూడిలో ఇసుక క్వారీకి అనుమతులు ఇవ్వవద్దంటూ గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ శ్రీలతకి వినతిపత్రం అందచేశారు. ఉప్పునీటి చొరబాటుతో పంటలకు ఇబ్బంది ఏర్పడుతుందనీ, గత ఏడాది బోర్లకు సైతం నీరు అందలేదని తెలిపారు. గ్రామస్థుల, రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇసుక క్వారీకి అనుమతులు ఇవ్వవద్దని కోరారు. కె.కృష్ణారావు, పి.కృష్ణారావు, పి. రాజారత్నం వినతిపత్రం ఇచ్చినవారిలో ఉన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి: బూదాల

**విశాలాంధ్ర-వినుకొండ:** నియోజకవర్గంలో పని చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్మికులకు నెలలు గడుస్తున్న జీతాలు ఇవ్వకపోవడం విచారకరమని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినుకొండ శివయ్య స్తూపం వద్ద సోమవారం స్వచ్ఛభారత్ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వాలు మారినప్పుడల్లా మీరు పనుల్లో మానుకోండి మా పార్టీ వారిని పెట్టుకుంటామని రాజకీయ వేధింపులు చేయటం సబబు కాదని అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన కొత్తలో కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పట్టణాలతో పాటు, గ్రామాలు కూడా పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో స్వచ్ఛభారత్ కార్మికుల వ్యవస్థను ఏర్పాటు చేసి పంచాయతీలకు జనాభా ప్రాతిపదికన కార్మికులు ఏర్పాటుచేసి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ఆ రోజు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న టైంలో ఏర్పాటు చేసిన ఈ కార్మికులను మళ్లీ చంద్రబాబు నాయుడు వస్తారు మా గోడు వింటారు సమాన పనికి సమాన వేతనం ఇస్తారు అని ఆశగా ఎదురుచూస్తున్న కార్మికులను నేటి పాలకులు, ప్రభుత్వాలు మారాయి కాబట్టి మీరు పనులు మానుకోవాలని ఆ స్థానంలో మాకు సంబంధించిన వారు ఏర్పాటు చేసుకుంటామని చెప్పటం ఎంతవరకు న్యాయమని, ఇదే కొనసాగితే నియోజకవర్గంలో ఉన్న కార్మికులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని బూదాల శ్రీనివాసరావు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు, నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, ముప్పాళ్ళ మల్లేశ్వరరావు, మొండితోక పౌలు, బందెల సుధాకర్, ఈ.పేరయ్య, మన్నం నరసింహ, బక్క ఏసుబాబు, ఉప్పులూరి పేరయ్య పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

**విశాలాంధ్ర-ఈపూరు :** విద్యార్థులు తమకు నచ్చిన క్రీడలో ఆసక్తి పెంచుకుని ప్రావీణ్యం పొందితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 6న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అంతర్ కళాశాలల పురుషులు, మహిళల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఛైర్మన్ డాక్టర్ చుండు వెంకటరావు సోమవారం తెలిపారు. ఈ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల నుంచి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అనేక టీంలు పాల్గొన్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ, టోర్నమెంట్ ఇన్‌చార్జ్ ఆర్.బలరాం నాయక్, సిహెచ్ అరవింద్ తెలిపారు. టోర్నమెంట్‌లో సెలక్షన్ అయినా క్రీడాకారులు నవంబర్ 26వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్ వెస్ట్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

# అమెరికా వైపు.. ప్రపంచం చూపు

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** ఈనెల 5న జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల కోసం ప్రపంచం ఉత్కంఠగా ఎదురు చూస్తుందని, డోనాల్డ్ ట్రంప్, హారిస్ మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ నెలకొని ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'అమెరికా అధ్యక్ష ఎన్నికలు-తీరు తెన్నులు' అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమానికి అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విశ్లేషకులు, విద్యావేత్త ఆర్.వి సింగరయ్య మాట్లాడుతూ అమెరికా 60వ అధ్యక్ష ఎన్నికల్లో 47వ అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి జరుగుతున్న ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి పోటీ చేస్తుండగా.. డెమొక్రటిక్ పార్టీ తరపున ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తల పడుతున్నారన్నారు. వచ్చే వారంలో విజేతలు ఎవరనేది ప్రజలు తీర్పునిస్తారన్నారు. విశ్రాంత ఇంజనీర్ ఎన్.సదాశివం మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడి ఎన్నిక మిగతా దేశాల అన్నింటి కంటే భిన్నంగా..సంక్లిష్టంగా ఉంటుందని, అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి ఒక ఎలక్టోరల్ కాలేజ్ ఏర్పడుతుందని, ఆ కాలేజీలో 538 మంది ఎలక్టోరేట్ ఉంటారన్నారు. గెలిచిన వారు జనవరి 20న ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఈసారి పోటీ మాత్రం పోటాపోటీగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు బి.జనార్ధనరావు, మురళి పాల్గొన్నారు.

# చదలవాడ జయ రాంబాబు సేవలు చిరస్మరణీయం

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** దివంగత మాజీ ఎమ్మెల్యే చదలవాడ జయరాంబాబు సేవలు చిరస్మరణీయమని చదలవాడ జయరాంబాబు తనయుడు చదలవాడ రఘురాం, పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. సోమవారం చదలవాడ జయరాంబాబు 5వ వర్ధంతి సందర్భంగా స్థానిక కొరిటిపాడు మెయిన్‌రోడ్డులో ఉన్న చదలవాడ జయరాంబాబు కాంస్య విగ్రహానికి మిరియాల వీరయ్య, ఆర్‌బి ఫ్రాంక్లిన్, రాజారావు, ఆలపాటి శ్రీనివాసరావు, మోహన్ రఘురాం, కాకుమాను రత్నం రాజు, మల్లిఖార్జునరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌సిఎం పాఠశాలలోని పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చదలవాడ జయరాంబాబు రాజకీయంగానే కాక సేవా పరంగా గుంటూరు నగరానికి అందించిన సేవలు, కృషి ఎప్పటికి మరువలేనివని కొనియాడారు. నేటి తరం రాజకీయ నాయకులు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నగరాభివృద్ధికి, ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. .

# నేడు సీపీఐ నేత పత్తిపాటి రోశయ్య వర్ధంతి

**విశాలాంధ్ర-దాచేపల్లి :** మండలంలోని పెద గార్లపాడుకు చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు పత్తిపాటి రోశయ్య 8వ వర్ధంతి మంగళవారం జరగనుంది. భారత కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మందపాటి నాగిరెడ్డి సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ కమిటీ సభ్యులు గాను, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గాను ఆయన పనిచేశారు. పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల, రెంటచింతల, కారంపూడి, మంచికల్లు, పాలువాయి, జెట్టి పాలెం, తంగెడ, కేసానపల్లి తదితర ప్రాంతాల్లో పార్టీపరంగా అర్హులైన ఇళ్ళు లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలను పంపిణీలో సఫలీకృతులయ్యారు. విశాలాంధ్ర తదితర పత్రికల్లో విలేకరిగా పనిచేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యుడుగా చేస్తూ జర్నలిజంలో ఎదురైన సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ నేపథ్యంలో నారాయణపురంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం రోశయ్య 8వ వర్ధంతి సభను నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు, ఏఐవైఎఫ్ గురజాల నియోజకవర్గ కమిటీ కార్యదర్శి పత్తిపాటి వెంకట నాగరాజు, సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి తెలిపారు. పార్టీ శ్రేణులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.


## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com, ప్రాంతీయ కార్యాలయం: డోర్ నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్‌కాలనీ, మెయిన్‌రోడ్డు, ఎస్‌బీఐ బ్యాంక్‌ఎదుట, విజయవాడ-520008

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు; మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇచ్చుట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

| వ.సం. | రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం. | ఎన్‌పీఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ ఇస్మాయిల్ బేగ్ అబ్దుల్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి అశ్విని కల్లంగి తండ్రి నాంచారయ్య, ...సహ రుణగ్రహీత. ఇద్దరూ ఇక్కడ నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం:- 10-189, ఐడే సాహెబ్ చెరువు, 10వ వార్డు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 521165. రుణఖాతా సంఖ్య: AP/VWD/VJDA/A000000516. | 05.09.2024 | 02.11.2024 & తేదీ :29.10.2024 నాటికి వడ్డీతో పాటు రూ.14,49,810/- (పద్నాలుగు లక్షల నలభైతొమ్మిది వేల ఎనిమిది వందల పది రూపాయలు మాత్రమే) |
| | ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: కృష్ణా జిల్లా, ఉయ్యూరు ఉప జిల్లా., ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయతీ ప్రాంతం, ఉయ్యూరు గ్రామం, ఆర్.ఎస్.నం 165/4లో 419.3 చదరపు గజాల విస్తీర్ణం. ఆర్.ఎస్.నం. 164/4, 164/5లో 43.6 చదరపు గజాలు మొత్తంగా డోర్ నంబర్ 8-63/205తో 462.9 చదరపు గజాల స్థలం, "లక్ష్మి ఇంపీరియల్ అపార్ట్‌మెంట్" సరిహద్దులు: ఐటెం నెం.1: ఆర్.ఎస్‌నం.165/4లోని 419.3 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం హద్దులు: తూర్పు: కొంత విస్తీర్ణం ఆటు రామిరెడ్డి, మహ్మద్ ఉస్మాన్‌కి చెందిన స్థలం, ఎంబిఎస్ చిట్‌ఫండ్ కంపెనీకి చెందిన స్థలం- 167 అ॥లు, దక్షిణం: పేలి పేలి సత్యనారాయణకు చెందిన ఇల్లు మరియు స్థలం - 33. 6 అడుగులు, పశ్చిమం : పేలి మాణిక్యాలరావుకు చెందిన ఇల్లు మరియు స్థలం- 167 అడుగులు, ఉత్తరం: నూకల లింగ మూర్తికి చెందిన స్థలం-11.6 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దుల పరిధిలో 419.3 చదరపు గజాలు లేదా 49.32 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. ఐటెమ్ నెం.2: ఆర్.ఎస్. నంబర్లు 164/4, 164/5లోని 43.6 చదరపు గజాల స్థలపు విస్తీర్ణం హద్దులు: తూర్పు: ఉమ్మడి బజార్ - 11 అడుగులు, దక్షిణం: బర్మతున్నీసా ఆస్తి- 35.6 అడుగులు, పశ్చిమం: నూకల లింగ మూర్తికి చెందిన ఆస్తి- 11 అడుగులు, ఉత్తరం: సుధీర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్‌కు చెందిన ఆస్తి -36 అడుగులు. ఐటమ్ నంబర్ 1 మరియు 2 కలిపి "లక్ష్మి ఇంపీరియల్ అపార్ట్‌మెంట్స్" తో 462.9 చదరపు గజాలు లేదా 386.98 చదరపు మీటర్ల విస్తీర్ణం లేదా విస్తీర్ణపు స్థలం. షెడ్యూల్‌బి: స్టిల్ట్ ఫ్లోర్‌లో 110 చదరపు అడుగుల ఉమ్మడి ప్రాంతం మరియు 30 చ॥అ॥ల ద్విచక్ర వాహన పార్కింగ్‌తో పాటు 590 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో "లక్ష్మి ఇంపీరియల్" యొక్క రెండవ అంతస్తులో అన్ని అనుభవ హక్కులతో ఉన్న ఫ్లాట్ నం.203 ఫ్లాట్‌తో పాటు 462.9 చదరపు గజాల స్థలం నుండి 30 చదరపు గజాలు లేదా 25.08 చదరపు మీటర్ల స్థలపు విస్తీర్ణపు కొలతతో కూడిన అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటా. హద్దులు: తూర్పు: ఉమ్మడి దారి, దక్షిణం: ఫ్లాట్ నం.202, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై | | |
| 2 | 1. శ్రీ జగన్‌మోహన్‌రావు వద్దాది ... రుణగ్రహీత, 2. శ్రీమతి హేమలత వద్దాది ...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డి.నం.6/207-1, సాయిబాబా గుడి దగ్గర, పెద్దవీధి, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301. రుణఖాతా సంఖ్య: AP/VWD/VJDA/A000000613. | 05.09.2024 | 02.11.2024 & తేదీ :29.10.2024 నాటికి వడ్డీతో పాటు రూ.6,93,700/- (ఆరు లక్షల తొంభైమూడు వేల ఏడువందల రూపాయలు మాత్రమే) |
| | ఆసక్తి సృష్టిం చబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు : ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: కృష్ణా జిల్లా, గుడివాడ ఎస్ఆర్ఓ, గుడివాడ, గుడివాడ మున్సిపల్ ఏరియా, పెద్ద వీధి, వార్డ్ నం.6, అసెస్‌మెంట్ నం.1068004642, డోర్ నం.6/207-బి-1, సర్వే నం.106/4లో 34.5 చదరపు గజాలు లేదా 28.24 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అన్ని అనుభవ హక్కులతో నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగియున్న ఆర్.సి.సి. భవనం మరియు భూమి మొత్తంగా. హద్దులు: తూర్పు: రోడ్డు; దక్షిణం: వద్దాది పార్వతికి చెందిన ఇల్లు, పడమర: నేలపు శ్రీనివాసరావుకు చెందిన ఇల్లు, ఉత్తరం: వద్దాది రాజుకు చెందిన ఇల్లు, గిఫ్ట్ డీడ్ నం: 12012/2022, తేదీ: 27.10.2017. ఎస్ఆర్ఓ : గుడివాడ. | | |
| 3 | 1. శ్రీ సైదయ్య బొప్పుడి ... రుణగ్రహీత, 2. శ్రీమతి లక్ష్మి బొప్పుడి...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నం.6-100, శావల్యాపురం, ఈర్లపాడు, పొట్లూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522646 రుణఖాతా సంఖ్య: No: AP/VWD/VJDA/A000000366 | 06.08.2024 | 02.11.2024 & తేదీ :30.10.2024 నాటికి వడ్డీతో పాటు రూ.8,38,610/- (ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరువందల పది రూపాయలు మాత్రమే) |
| | ఆసక్తి సృష్టిం చబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు : - అన్ని అనుభవ హక్కులతోపాటు గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ ఉప జిల్లా, శావల్యాపురం మండలం, ఇర్లపాడు గ్రామం, ఇర్లపాడు గ్రామపంచాయతీ, పొట్లూరు శివారు, అసెస్‌మెంట్ నం.102లో ఉన్న డి.నం.52లో 900 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా ఆర్‌సిసి డాబా ఇంటితో 206.25 చదరపు గజాలు లేదా 172.44 చదరపు మీటర్ల విస్తీర్ణం. హద్దులు: తూర్పు: బజార్-38 అ॥లు, దక్షిణం: చింతల నాగయ్య ఆస్తి-49.6అ॥లు. పడమర: బిక్కి మహేశ్వరరావు ఆస్తి-37 అ॥లు, ఉత్తరం: బొప్పుడి వెంకటరావు ఆస్తి-49 అ॥లు. సెటిల్‌మెంట్ డీడ్ నం.1054/2022, తేదీ: 12-01-2022, ఎస్ఆర్ఓ : నరసరావుపేట. | | |

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లుకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 05.11.2024, ప్రదేశము : గుంటూరు — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

VASTU HOUSING FINANCE

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

### స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల ఇ-వేలం విక్రయ నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన ఈ కింద ప్రస్తావించిన స్థిర ఆస్తులు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనది. సదరు హామీగా పెట్టిన ఆస్తులను 'ఎచ్చట ఉన్నది ఉన్నట్లు', "ఏమంటే అది", 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది.

మేము https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించబోతున్నామని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

| వ. నం. | ఎక్కౌంట్ నం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేరు | 13(2) సెక్షన్ కింద డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి & తేదీ మరియు భౌతిక స్వాధీనత తేదీ | ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు | రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము డిపాజిట్ (రూ.లలో) | ఇ-వేలం తేదీ మరియు సమయం, ఇఎండి సమర్పణకు చివరి తేదీ, తనిఖీ తేదీ |
|---|---|---|---|---|---|
| 1. | LP0000000036908 రాఘవేంద్రరావు పొన్నూరు (రుణగ్రహీత) నాగ హరిత సునంద పొన్నూరు (సహ-రుణగ్రహీత) | డిమాండ్ నోటీసు తేదీ: 22-జూన్-23 & మొత్తం 05-జూన్-22 నాటికి రూ.658395 + వడ్డీ, వ్యయం వగైరా & 30-డిసెంబరు-23 | ఆర్.ఎస్. నెం 122-1, డోర్ నెం 3-165 తూర్పు భాగం, నాగాయలంక గ్రామ పంచాయతీ మరియు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ -521120 | రూ.9,50,000/- రూ.95,000/- | 20-నవంబరు-24, సమయం: ఉ.11.00 గం. నుంచి సా.4:00, 19-నవంబరు-24 సా.5:00 గం. వరకు. 12-నవంబరు-24 |

1. ఆసక్తిగల పార్టీలు / బిడ్డర్లు అందరూ https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అభ్యర్థించడమైనది. ఇ-వేలంపై వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాగోరు బిడ్డర్లు ఎం/ఎస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)ను సంప్రదించవచ్చు. చిరునామా: ప్రధాన కార్యాలయం: బి-705, వాల్ స్ట్రీట్ -2, ఓరియంట్ క్లబ్ ఎదుట, గుజరాత్ కాలేజీ దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్ - 380 006, గుజరాత్ (ఇండియా). సంప్రదింపు వ్యక్తి : శ్రీ రామ్ శర్మ, కాంటాక్ట్ నంబర్: 8000023297/ 9265562818/9265562821/079-68136842/6869. ఇమెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net , support@auctiontiger.net.
2. ఇ-వేలంలో పాల్గొనడానికి నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://sarfaesi.auctiontiger.net ని సందర్శించండి.
3. ఆస్తి గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి - సత్యనారాయణ గుంపుల/నీలపల్లి రాజు రెడ్డి సంప్రదించండి. 9703143434/9949600034

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం ఇది చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు కూడా

తేదీ : 05.11.2024
ప్రదేశము : గుంటూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

## శివాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య తర్వాత జరిగే అన్నదాన కార్యక్రమం సోమవారం జరిగింది.

ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతి నెల అమావాస్య తర్వాత వచ్చే సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. కార్తీక సోమవారం పర్వదినం కావడంతో ఈ నెల 5000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నేం రమేష్ బాబు, అనిత దంపతులు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, కాగ్గా శ్రీనివాసరావు, జూట్టు ఏడుకొండలు, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, గండికోట అచ్చయ్య, రెడ్డి వీర రాఘవులు, పంచల శివన్నారాయణ, సంద్యాల గోపాలకృష్ణ, దుంపల సోములు, తాండవ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓట్ల నమోదు

విశాలాంధ్ర-మంగళగిరి : రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు కావాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కోసం అందరూ దరఖాస్తు చేసుకోవాలని టీడీపీ నాయకులు, గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు అన్నారు. మంగళగిరి మండలం నవులూరు గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కును మంత్రి నారా లోకేష్ పిలుపుమేరకు వేమూరి మైనర్ బాబు గ్రామంలోని ప్రతి నివాసానికి వెళ్లి పట్టభద్రులు ఎవరైతే ఉన్నారో వారికి ఓటు హక్కు నమోదు చేయించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టభద్రులైన వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్ది ఏసుబాబు, కొత్త శ్రీనివాసరావు, మంగళగిరి మండల ఎస్సీ సెల్ కార్యదర్శి వేమూరి బుజ్జిబాబు, వేమూరి చిన్నబ్బాయి, గుమ్మడి కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు నిధులు మంజూరు

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలో 15 గ్రామాల్లో నూతనంగా సిమెంట్ రోడ్లు ఏర్పాటుకు రూ.2.75 కోట్లు మంజూరైనట్లు మండల పంచాయతీ రాజ్ ఏఈ పోకల హనుమంతరావు తెలిపారు. మరో 4 సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపించామని, త్వరలో మంజూరు కానున్నట్లు చెప్పారు. రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇటీవల భూమి పూజ చేశారని, ఇసుక కొరతగా ఉందని, ఇసుక వస్తే ఒక్క నెల రోజుల్లో రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయనున్నట్లు సోమవారం ఆయన తెలిపారు.

## కార్మికులకు తోపుడు బండ్లు అందజేత

విశాలాంధ్ర-వినుకొండ: మున్సిపాలిటీలో పాడైపోయిన తోపుడు బండ్లు వల్ల పారిశుధ్య కార్మికులు పడుతున్న అవస్థల్ని తొలగించడానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచన మేరకు కమిషనర్ సుభాష్ చంద్రబోస్ వాటిని తయారు చేయించి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇప్పటివరకు 25 తోపుడు బండ్లు పునరుద్దరించామని, ఇంకనూ గుర్తించిన 28 బండ్లను త్వరలో రిపేరు చేయించి ఇస్తామని తెలి

పారు. ఇళ్లు, వ్యాపార సముదాయాల నుంచి వచ్చే చెత్తను విధిగా తడిచెత్తగా, పొడిచెత్తగా, ప్రమాదకర చెత్తగా వేరు చేసి ఇవ్వాలని కోరారు. తడిచెత్తను వర్మికంపోస్ట్ తయారు చేయటానికి, ఐ.ఎస్.డబల్.ఎం. నందు విండ్రోజ్ పద్ధతి ద్వారా ఎరువు తయారు చేయడానికి వినియోగిస్తామని తెలిపారు. పొడిచెత్తను పునర్వినియోగపరచదగిన వస్తువులను వేరుచేసి వాటి అమ్మకము వల్ల మునిసిపల్ కార్యాలయమునకు ఆర్థిక స్వావలంబన కలుగుతుందని తెలిపారు. ప్రమాదకర చెత్తను గుంటూరు వద్దనున్న జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు పంపిస్తారని తెలిపారు. తద్వారా పట్టణం చెత్త రహితంగా పరిపూర్ణంగా తీర్చిదిద్దుటకు సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు.

## డోలి మోతలపై కూటమి సర్కార్ స్పందించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : నేటికి గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి లేక కిలో మీటర్ల లెక్కన డోలీ మోతలు తప్పటం లేదని రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు బి.శ్రీను నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కనీస సౌకర్యాలైన విధి దీపాలు, మంచి నీరు, రోడ్లు లాంటివి నేటికి లేకపోవడం దురదృష్టకరమన్నారు. కనీస సౌకర్యాలు రోడ్లు సక్రమంగా లేకపోవటంతో జీకె వీధి మండలం గాలికొండ పంచాయతీ పరిధిలో గల బూసకొండ గ్రామానికి చెందిన జర్ర కాసులమ్మ వాంతులు, జ్వరం, కడుపునొప్పితో తీవ్ర అనారోగ్యానికి గురైతే ఆ గ్రామానికి రోడ్లు సక్రమంగా లేకపోవడం వలన అంబులెన్స్ పోయే మార్గం లేక 8 కిలో మీటర్లు కాలినడకన డోలి మోసుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం శోచనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డోలి మోతలు ఉండవు అని చెప్పిన ప్రభుత్వం ఈ సంఘటనపై ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వైజాగ్ అభివృద్ధి, రోడ్ల అభివృద్ధి కోసం లక్షల కోట్ల ఖర్చు పెడు తున్నామని ప్రభుత్వం చెబుతుందని గిరిజనులు నివసించే ఇటువంటి ప్రాంతాలు కానరాలేదా అని దుయ్యబట్టారు. ఇప్పటికైనా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయించి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## టీటీడీ చైర్మన్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వక్ఫ్ బోర్డు రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థ అంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకటనలో అన్నారు. తక్షణమే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**విద్యుద్ఘాత ఘటన దురదృష్టకరం**

తూర్పు గోదావరి జిల్లాలో విద్యుద్ఘాతంతో నలుగురు మృతి చెందడం దురదృష్టకర సంఘటన అని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఫ్లెక్సీ కడుతూ నలుగురు యువకులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయా కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, తీవ్రంగా గాయపడి వైద్య చికిత్స పొందుతున్న వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 70 మంది అర్జీదారులు తమ వినతులను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో నలుమూల ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడకి వస్తుంటారని అన్నారు. అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని సూచించారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కారం చూపాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి గుడి పునర్నిర్మాణం

విశాలాంధ్ర-దుర్గి: ముటుకూరు రోడ్డులో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణ పనులను ఆలయ కమిటీ సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు విచ్చేసి నవధాన్యాలు సమర్పించి, నిర్మాణానికి ఒక్కొక్కరూ 5 ఇటుకలు అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



విశాలాంధ్ర - వినుకొండ : సుమారు 75 సంవత్సరాల వయసు గల వ్యక్తి సోమవారం వినుకొండ పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్ శ్రీనివాస్ నర్సింగ్ హోమ్ వద్ద అనారోగ్యంతో కొన ఊపిరితో ఉండగా చుట్టుపక్కల వారు చూసి108 అంబులెన్స్ వారికి ఫోన్ చేసి చెప్పగా అంబులెన్స్ వారు వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడ డాక్టర్ పరీక్షించి అతను చనిపోయినట్లుగా నిర్ధారించారు. శవమును శవాగారం నందు భద్రపరచడమైనది. కావున పైన తెలిపిన శవం తాలూకా ఆచూకీ తెలిసినచో వినుకొండ పోలీసు వారికి సంప్రదించవలసిందిగా స్థానిక పోలీసులు కోరారు. సంప్రదించవలసిన నెంబరు.

9440796248 సి.ఐ, 8523877893 ఎస్.ఐ

## ముగిసిన గ్యార్మీ పండుగ వేడుకలు

విశాలాంధ్ర-దాచేపల్లి : ముస్లింలతో పాటు అన్ని వర్గాల ప్రజలు నెల రోజులుగా ఆదరించి జరుపుకున్న గ్యార్మీ (జెండా) పండగ వేడుకలు ముగిశాయి. అన్ని ప్రాంతాల్లో భక్తులు, మహిళలు ఊరేగింపుగా వెళ్లి మహా వృక్షాలను ఆరాధించి బెల్లం చదివించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగులతో కూడిన జెండాలను ఎగురవేశారు. దీనిలో భాగంగానే స్థానిక ఉన్నత పాఠశాల, పీర్ల చావిడి తదితర ప్రాంతాల్లో ఉన్న వృక్షాలకు ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం అల్లా పేరుతో జెండాలను ఎగురవేశారు. పెళ్ళిళ్ళ సీజన్‌లో వాటిని విడిది చెట్లుగా కూడా కొలుస్తారు. ఈ నెల రోజుల పాటు ముస్లిం సోదరులు విరివిగా దానధర్మాలు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా సోమవారం బంగారు నగల వ్యాపారి షేక్ జానీబాషా తన వంతుగా నగర పంచాయతీ పరిధిలోని దాచేపల్లి, నడికుడి, నారాయణపురం ప్రాంతాల్లో వృద్ధులకు భోజనం ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాప తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'భారత నిర్మాణ సారథి నెహ్రూజీ'పై చర్చా గోష్ఠి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో మంగళవారం ఉదయం 10.30 గంటలకు 'భారత నిర్మాణ సారథి నెహ్రూజీ'పై చర్చా గోష్ఠి కార్యక్రమం జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ చర్చా గోష్ఠిలో ప్రధాన వక్తలుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మీడియా కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఆలపాటి సురేష్ పాల్గొని మాట్లాడనున్నారన్నారు. ఈ చర్చా గోష్ఠికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## అంజిరెడ్డి కాలనీలో నీటి కష్టాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : జీవనానికి గాలి, నీరు, ఆహారం అవసరం ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే గాలి, నీళ్లకు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రోజువారీ అవసరాలకు వాడుకునేందుకు, తాగేందుకు సైతం నీటికి ఎంటీఎంసీ పరిధిలోని అంజిరెడ్డి కాలనీ వాసులు అనేక కష్టాలు పడాల్సి వస్తుంది. అన్ని వసతులు ఉన్న నీటి కష్టాలకు అధికారుల వైఫల్యమే కారణమనేందుకు ఆ కాలనీ ఉదాహరణ. కృష్ణనది ప్రక్కనే ఉన్నా నీటి కష్టాలు వదలడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి నీటి కష్టాలు తీర్చాలని ఎదురు చూస్తున్నారు. ఎప్పుడు నీళ్లు వదులుతారో తెలియదు. వచ్చిన నీళ్లు అందరికీ సరిపోవడంలేదని చెబుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తాగునీటిని ఇవ్వాలని కోరుతున్నారు.


**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రీడ్రెసెల్ కమీషన్ వారి ఉత్తర్వుల మేరకు**

**ఎమ్.ఎ. 33/2024**

1) హౌసింగ్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్, కార్పొరేట్ ఆఫీస్, రమొన్ హౌజ్, హెచ్.టీ వరెక్ మార్గ్, ముంబై-400020.
2) బ్రాంచ్ మేనేజర్, హెచ్.డి.ఎఫ్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, 4-12-41, పి.యస్. కాంప్లెక్స్, కొరిటపాడు, మెయిన్ రోడ్, గుంటూరు-522006.
మరియు
**ముందురు వెంకట సుబ్బారావు, తండ్రి వరద రాజులు,** 10-5-8/1, చింత వారి వీధి, అరండల్ పేట్, నరసరావుపేట, గుంటూరు జిల్లా-522601.
పై నంబర్ కేసు నందు మీరు ప్రతివాదిగా ఉన్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిన తీసుకోని కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రీడ్రెసెల్ కమిషన్ విజయవాడ, వారు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసును తెలియచేయవలసిందిగా కేసును నః **M.A.33/2024** ను ది. **22.11.2024** తేదీ నాటికి వాయిదా వేసివున్నారు. కావునా, ఈ కేసులో ప్రతివాది అయిన **ముందురు వెంకట సుబ్బారావు** గారు ఆరోజు అనగా ది. **22.11.2024**న స్వయంగా కానీ, అడ్వకేట్ గారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలెను, లేనియెడల మీ పరోక్షమున కేసును విచారించి నిర్ణయించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
**వాయిదా తేది: 22.11.2024**
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**ఎన్.వి. సుమంత్ (అడ్వకేట్) - 9849265550**
ఇండస్ లా ఫర్మ్, 302, మూడవ అంతస్తు, యస్ఎల్‌వి అడోట్, పి.వి. రావ్ వీధి, గాయత్రీ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008.



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రీడ్రెసెల్ కమీషన్ వారి ఉత్తర్వుల మేరకు**

**ఎమ్.ఎ. 34/2024**

1) హౌసింగ్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్, కార్పొరేట్ ఆఫీస్, రమొన్ హౌజ్, హెచ్.టీ వరెక్ మార్గ్, ముంబై-400020.
2) బ్రాంచ్ మేనేజర్, హెచ్.డి.ఎఫ్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, 4-12-41, పి.యస్. కాంప్లెక్స్, కొరిటపాడు, మెయిన్ రోడ్, గుంటూరు-522006.
మరియు
**ముందురు వెంకట సుబ్బారావు, తండ్రి వరద రాజులు,** 10-5-8/1, చింత వారి వీధి, అరండల్ పేట్, నరసరావుపేట, గుంటూరు జిల్లా-522601.
పై నంబర్ కేసు నందు మీరు ప్రతివాదిగా ఉన్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిన తీసుకోని కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రీడ్రెసెల్ కమిషన్ విజయవాడ, వారు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసును తెలియచేయవలసిందిగా కేసును నః **M.A.34/2024** ను ది. **22.11.2024** తేదీ నాటికి వాయిదా వేసివున్నారు. కావునా, ఈ కేసులో ప్రతివాది అయిన **ముందురు వెంకట సుబ్బారావు** గారు ఆరోజు అనగా ది. **22.11.2024**న స్వయంగా కానీ, అడ్వకేట్ గారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలెను, లేనియెడల మీ పరోక్షమున కేసును విచారించి నిర్ణయించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
**వాయిదా తేది: 22.11.2024**
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**ఎన్.వి. సుమంత్ (అడ్వకేట్) - 9849265550**
ఇండస్ లా ఫర్మ్, 302, మూడవ అంతస్తు, యస్ఎల్‌వి అడోట్, పి.వి. రావ్ వీధి, గాయత్రీ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008.



**NAME CHANGE AS PER AADHAR CARD**

I, YENUMULA VIJAY KUMAR, S/o. Yenumula Narayana, Door No.32-13-1150/1, Flat No.502, Lakshmi Nivas Apartments, Back side Sri Lalitha Ammavari Temple, 6th Lane, Srinagar, Guntur-6, Guntur District, A.P., India. My name is **YENUMULA VIJAY KUMAR** according my Aadhar card, **YENUMULA VIJAY KUMAR** was named in my Pass Port. Hereafter my name has been changed as **YENUMULA VIJAYA KUMAR.** Hereafter all documents & correspondence will be continued with this name.



**CHANGE OF NAME**

I, **GUDIMETLA ANSURYAMMA** (Old Name), W/o. **Gudimetla Rangaiah**, Resident of Door No. 1-17, Rajupalem Village, Rajupalem Mandal, Palnadu Dist., A.P., have changed my name as **GUDIMETLA ANASURYAMMA** (New Name) W/o. **Gudimetla Rangaiah**. Henceforth I will be called as **GUDIMETLA ANASURYAMMA W/o. Gudimetla Rangaiah** for all purposes.



**ప్రకటన**

ఈన 2024 వ సం. నవంబరు నెల 04 వ తారీఖున వ్రాయించుకున్నటువంటి గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కొలకలూరు శివారు ఖాజీపేట గ్రామ కాపురస్తురాలు ఆలపాటి కృష్ణమూర్తి గారి కుమార్తె ఆలపాటి ప్రత్యూష గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తిని నా క్లయింటు ది.26-10-2024 వ తేదీన వారి తల్లి గారైన ఆలపాటి పద్మావతి గారి వద్ద నుండి శ్రీ దుగ్గిరాల సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడినట్టి దఖలు దస్తావేజు నెం.6710/2024 రు ద్వారా దఖలు పొంది యున్నారు. మరియు నా క్లయింటు ఏలూరు రోడ్డులో ఉన్నటువంటి డి.సి.బి బ్యాంకు నందు లోను పొందు నిమిత్తం దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించిన ఒరిజినలు దస్తావేజులు ను బ్యాంకు వారికి ఇవ్వటానికి ది.30-10-2024వ తేదీన వారి స్వగృహం నుండి బ్యాంకుకు వెళ్ళుచుండగా మార్గమధ్యమున దిగువ షెడ్యూలాస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు అనగా ది.09-05-1995 వ తేదీన రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.1312/1995 రు కల కవరు పోయినదని తెలిపియున్నారు. కావునా సదరు డాక్యుమెంటు కల బ్యాగు వేరెవరికైనను దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన అడ్రసుకు స్వయముగా కాని, రిజిష్టరు పోస్టువిత్ ఎక్నాలెడ్జ్మెంట్ ద్వారా కాని 15 రోజులలోపు తెలియచేయగలరు. అయితే సదరు డాక్యుమెంటు దొరికిన వారు నా క్లయింటు యొక్క హక్కులకు వ్యతిరేకముగా ఉపయోగించిన యెడల నా క్లయింటు తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురని, షెడ్యూలాస్తిపై నా క్లయింటు యొక్క హక్కులకు భంగం కలుగచేయరాదని ఇందుమూలముగా తెలియచేయటమైనది. షెడ్యూలు: గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, కొలకలూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన కొలకలూరు గ్రామ తాలూరు డి.నెం.841-8సి రు మిద్దాములె కొలకలూరు గ్రామ పాత డోర్ నెం.25-98 రు కు సరి అయిన కొత్త డోర నెం.19-148 రు అసెస్మెంట్ నెం.3748 రుగా గల ఆస్తికి హద్దులు:- తూర్పు: చక్కా అప్పారావు, తండ్రి: కోటయ్య గారి స్థలము హద్దు లిం.48లు, దక్షిణం:గోవిందు వెంకటేశ్వరరావు గారి స్థలము హద్దు లిం.32లు, తిరిగి తూర్పు: గోవిందు వెంకటేశ్వరరావు గారి స్థలము హద్దు లిం.50లు, తిరిగి దక్షిణము: పోలిశెట్టి సాంబశివరావు గారి స్థలము లిం.59లు, పడమర: చక్కా సాంబశివరావు వగైరాల స్థలము హద్దు లిం.105లు, ఉత్తరం: చక్కా అప్పారావు, తండ్రి: వెంకటేశ్వర్లు గారి స్థలము హద్దు లిం.63లు, తిరిగి తూర్పు: స్వంత బజారు హద్దు లిం.9లు, తిరిగి ఉత్తరము: స్వంత బజారు హద్దు లిం.35లు. యీ హద్దుల మధ్య చ॥గ॥ 404.5లు లేక చ.మీ.338.21 ల నివేశన స్థలము అందు నిర్మించియున్న ఆర్.సి.సి. డాబా యిల్లున్నూ ఏ.సి.సి. రేకు కప్పు గలరేకు షెడ్డు లందుకు సంబంధించిన యావత్తు కలప, కరెంటు సర్వీసు వగైరాలలో సహా.

తేది: 04-11-2024
విజయవాడ

**జి.యస్.వి. పుల్లారావు**
అడ్వకేట్
హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్
43-106-22/బి, పోస్టుమాన్ రామచంద్రయ్య వీధి,
ఇందిరానగర్, విజయవాడ
సెల్: 8328626188

# ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో పీఎంఏవై ద్వారా హౌసింగ్ లే అవుట్లలో, స్వంత స్థలాలు మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్లోను, స్వంత స్థలాల్లోను పీఎం అవాస్ యోజన (గ్రామీణ్, అర్బన్)లో మంజూరు చేసిన ఇళ్లు 2024 డిసెంబరు 31 నాటికి పూర్తి అయ్యేలా ప్రతి వారంకు నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితంగా అధిగమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ లెవల్లో ఉన్న ఇళ్ళు పూర్తి అయ్యేలా, స్టేజ్ అప్డేషన్ సక్రమంగా జరిగేలా ఎంపీడీవోలు హౌసింగ్ ఏఈలను సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ సచివాలయ ఉద్యోగులతో లబ్ధిదారులకు పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో విద్యార్థులకు అపార్ ఐడీల క్రియేట్ వేగవంతం చేయాలని, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థల్లో ప్రత్యేక దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికి ఆధార్ అనుసంధానం కాని బ్యాంకు ఖాతాలకు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సచివాలయ ఉద్యోగులు బ్యాంకుల ద్వారా అను సంధాన ప్రక్రియను నిర్వ హించే చర్యలు తీసుకోవాలన్నారు. పల్లె పండుగలో ఉపాధి హామీ పథకంలో మంజూరు చేసిన సీసీ రోడ్లు, సైడు కాల్వల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాద్, సీపీఓ శేషశ్రీ, డ్వామా పీడీ శ్రీనివాసులు, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా దేవి, జిల్లా సహకారశాఖ అధికారి వీరాచారి, విభిన్న ప్రతిభావంతులు శాఖ ఏడీ సువార్త పాల్గొన్నారు.

## శానిటేషన్ పనుల పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో సోమవారం 2,16,17వ వార్డులలో తెనాలి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, ఫైర్ పర్సన్ టి.రాధికలు విస్తృతంగా పర్యటించారు. అక్కడ పరిస్థితులను అచట ప్రజలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ విభాగం వర్కర్లకు తగిన సూచనలు సలహాలనిచ్చారు. వారు మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని వర్కర్లు కూడా శ్రద్ధతో పని చేస్తున్న మరింత కృషి చేయాలని చెప్పారు. మున్సిపల్ కార్మికులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్డి నిర్మాణం

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలో శాశ్వత అంగన్వాడీ భవనాలు ఉన్న గ్రామాల్లో చిన్నారులకు సౌకర్యవంతంగా ఉండేందుకు వీలుగా మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టినట్లు ఇన్చార్జీ ఆర్డబ్ల్యూఎస్ ఎ.ఇ. రత్నబాబు సోమవారం తెలిపారు. మండలంలోని కొత్తలూరు, ఇర్లపాడు, మతుకుమల్లి, వయ్యకల్లు తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల వద్ద నిర్మాణ పనులు చేపట్టామని, ఒక్కొక్క దాని నిర్మాణానికి, ప్రభుత్వం రూ.36వేలు కేటాయించిందని తెలిపారు. ఆయా గ్రామాల్లో 7 నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆయనతో పాటు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రంతు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ఫెన్సింగ్, హాకీ పోటీలకు విద్యార్థులు

విశాలాంధ్ర-తెనాలి : జడ్.పి.హైస్కూల్, నందిగం, సత్తెనపల్లిలో జరిగిన అండర్-19 ఫెన్సింగ్ పోటీలలో బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు పెనుమూడి బ్యూలా (9వ తరగతి) అత్యంత ప్రతిభ కనబరిచి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు, షేక్ హనీఫ్, షేక్ రియాజ్ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు శ్రీరావి సాంబయ్య పురపాలక పాఠశాల ఇన్ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు చిలకా సుందరరావు తెలిపారు. కర్నూలులో జరిగే ఫెన్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో కాకినాడలో జరిగే హాకీ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు టి.ప్రసాదకుమారి, కొడాలి గోవర్ధన తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రోచిష్మతికి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గత మూడు రోజులు నుంచి తెనాలిలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ యు-17 కేటగిరి వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో పెదకాకాని మండలం ఉప్పలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న బిట్రా రోచిష్మతి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

## భానుప్రకాష్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)నూతన పాలకమండలి సభ్యునిగా నియమితులైన జి.భానుప్రకాష్ రెడ్డి బీజేపీ సంస్థాగత నిర్మాణ కార్యశాల కార్యక్రమం నిమిత్తం సోమవారం గుంటూరు వచ్చారు. ఈ సందర్భంగా 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ జనసేన నాయకులు, కార్పొరేటర్లతో భానుప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు కూనిశెట్టి చంద్రశేఖర్, పలువురు కార్పొరేటర్లు తదితరులు ఉన్నారు.

## ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి తప్పనిసరి: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో ఏదైనా ర్యాలీ, ఊరేగింపు నిర్వహించాలనుకునే వారు పోలీసుల నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. అప్పుడు దానికి తగినట్లుగా బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొంతమంది ర్యాలీలు, ఊరేగింపు సమయాల్లో విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తూ, భయాందోళనలకు, అసౌకర్యానికి గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి చర్యలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ర్యాలీలు, ఊరేగింపుల్లో పెద్ద పెద్ద శబ్దాలతో కూడిన డీజే సౌండ్ బాక్సులను పెట్టడం వలన చిన్న పిల్లలు, ఆడవారు, అనారోగ్యంగా ఉన్న వారు భయాందోళనకు గురయ్యే అవకాశం ఉంటుందని, అందువలన అటువంటి వాటికి అనుమతులు లేవన్నారు. అత్యవసర సర్వీసు అయిన అంబులెన్స్ వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడటం కూడా జరుగుతుందని, దాని వలన రోగికి సరైన సమయంలో వైద్యం అందక నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ర్యాలీలు, ఊరేగింపులో కొంతమంది యువకులు బైకుల సైలెన్సర్లు తీసి, పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ అడ్డదిడ్డంగా నడపడం, వాహనాలపై ఎక్కి వికృత చేష్టలు చేస్తూ ఎదుటివారిని రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం వలన అక్కడ శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. ఎవరైనా ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించదలిస్తే తప్పనిసరిగా పోలీసుల ముందస్తు అనుమతి తీసుకోవాలని, లేనిపక్షంలో పోలీసులు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు.

## పౌష్టికాహారంతో క్షయ వ్యాధిని అంతం చేయవచ్చు

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక నందులపేట అర్బన్ హెల్త్ సెంటర్లో సోమవారం పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే ఉచిత మందులతోపాటు పౌష్టికాహారం తీసుకోవడం వలన క్షయ వ్యాధిని త్వరగా నిర్మూలించవచ్చని, ఒకరి నుండి మరొకరికి రాకుండా అరికట్ట వచ్చని చెప్పారు. ప్రజలు గమనించి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. టిబి యూనిట్ సూపర్వైజర్ డా.రవికుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన వారు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని వారిని అభినందించారు. సోషల్ వర్కర్ ఆర్. శ్రీనివాస్నాయక్ మాట్లాడుతూ తమ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తున్నామని అందులో భాగంగా ఈ రోజు టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామన్నారు. క్షయ లేని పట్టణంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు, దాతలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. డాక్టర్ రమాదేవి, డా. రవికుమార్, టిబి యూనిట్ సిబ్బంది లక్ష్మీ, భార్గవి, దిలీప్, సంస్థ ప్రతినిధులు జేమ్స్, శామ్యూల్, క్షయ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

## చిన్నారులకు బాలసాహితీ పుస్తకాల బహూకరణ

విశాలాంధ్ర-తెనాలి : వేజళ్ల వెంకట సుబ్బారావు 90వ జయంతిని మారీసుపేట మరంబజారులో ఉన్న పురపాలక ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా జరిపారు. వేజళ్ళ వెంకట సుబ్బారావు స్మారక విద్యా ట్రస్టు వ్యవస్థాపకులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 60 మంది చిన్నారులకు అమూల్యమైన బాలసాహితీ పుస్తకాలు, నీతి కథల పుస్తకాలు, బిస్కట్ ప్యాకెట్లు పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని చెబుతూ వస్త్ర సంచులు, పర్యావరణ సమతుల్యతను కాపాడాలని సూచిస్తూ మొక్కలను, ఇంకా నోట్ పుస్తకాలు, పెన్నులు, చిత్రలేఖనానికి ఉపయోగపడే రంగు పెన్సిళ్ళు ఇత్యాది విద్యా సామాగ్రిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో బాలసాహిత్యం పట్ల చిన్నారులకు అవగాహన కల్గిస్తూ పట్టణానికి చెందిన ప్రముఖ బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీం జాని ప్రసంగించారు. అనంతరం విద్యా ట్రస్ట్ తరపున షేక్ అబ్దుల్ హకీం జానికి మొక్కను బహూకరించి, దుశ్శాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించి బాలసాహిత్యరత్న పురస్కారాన్ని ఉమామహేశ్వర్ అందించారు. గత పదేళ్ళుగా పలురకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యా ట్రస్ట్ వ్యవస్థాపకుడు వేజళ్ల ఉమామహేశ్వర్ను పలువురు వక్తలు ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, పుల్లారావు, సిఆర్ పి శ్రీమతి శ్రీదేవి లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శ్రీ టియస్ వి ప్రసాద్, శ్రీ బి. శివరామకృష్ణలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పార్టీ కార్యాలయం ఎంతైనా అవసరం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజా సమస్యలపై చర్చించేందుకు సమస్యలు పరిష్కరించే దిశగా నాయకులు, కార్యకర్తలు సమావేశాలు, చర్చలు జరుపుకునేందుకు పార్టీ కార్యాలయం ఎంతైనా అవసరమని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్కుమార్ అన్నారు. మండల కేంద్రమైన ఫిరంగిపురంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. కులమతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను నెరవేర్చే విధంగా నాయకులు పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన మండల పార్టీ అధ్యక్షులు మండవ నరసింహారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేగల ప్రభాకర్, కొత్తపల్లి కోటేశ్వరరావు, ఆళ్ల కృష్ణమూర్తి, యాకూబ్, చెక్క హనుమంతరావు, ఓంకార్, బీజేపీ అధ్యక్షులు విశ్వనాధుని హరిబాబు, జనసేన నాయకులు కేశవ, పెరికల హృదయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లు, డ్రైన్ల మీద ఆక్రమణలను తొలగించాలని, ఆక్రమణలు పునరావృతమైతే సంబందిత వార్డ్ సచివాలయ ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులదే భాధ్యత అని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టంచేశారు. సోమవారం కమిషనర్ అమరావతి రోడ్లో ఆక్రమణల తొలగింపు, కంపోస్ట్ యార్డ్లో వ్యర్ధాల తరలింపు, ఏబీసీ సెంటర్లో వీధి కుక్కల ఆపరేషన్లు, అందుకు తగిన ఏర్పాట్లను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. తొలుత అమరావతి రోడ్లోని డ్రైన్ మీద, రోడ్ మీద ఆక్రమణల తొలగింపును పరిశీలించి, ఆక్రమణల తొలగింపులో ఎక్కడా రాజీ పడడానికి వీలులేదని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, సిఎంఒహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఏసీపీ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో కార్తీక శోభ

విశాలాంధ్ర-రెంటచింతల: భక్తులు పరమ పవిత్రంగా భావించే కార్తిక మాసం తొలి సోమవారం సందర్భంగా భక్తుల విశేష పూజలతో శివాలయాలు కార్తిక శోభను సంతరించుకున్నాయి. కార్తిక మాసంలో సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఉండి శైవక్షేత్రాలను దర్శించుకుంటే శుభమని అందరూ భావిస్తారు. తెల్లవారు జామున.. ప్రదోషకాలంలో ఉపవాసం ఉండి స్వామికి అభిషేకం చేస్తే దీర్ఘకాలిక రోగాల నుంచి ఉపశమనం కలగటమే కాకుండా ఆరోగ్యం కుదుటపడుతుందని భక్తుల విశ్వాసం. తొలి సోమవారం కావడంతో ఉదయం నుంచే మండలంలోని పలు శివాలయాల్లో భక్తులు శివారాధనలు చేశారు. వేకువజామునే సత్రశాల శైవక్షేత్రం సమీపంలోని పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. మూల విరాట్కు అర్చకులు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మహిళా భక్తులు ఆలయ పరిసరాల్లో కార్తిక దీపాలను వెలిగించారు. ఆలయ పరిసరాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి.

విశాలాంధ్ర



## సీఎంకు జంగా కృష్ణమూర్తి సన్మానం

విశాలాంధ్ర-దాచేపల్లి : గురజాల మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణ మూర్తిని టీటీడీ పాలక మండలి సభ్యుడుగా ప్రభుత్వం నియమించిన విషయం విదితమే. దీంతో ఆయనతో పాటు కుమారుడు వెంకట కోటయ్య సోమవారం సీఎం చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా టీటీడీకి కొత్తగా నియమించిన పాలక మండలి ఛైర్మన్ సహ సభ్యులు ఈ నెల 6న ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## పారిశుధ్యంపై అధికారుల దృష్టి

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలోని అంజనీ పురం కాలనీలో అతి సార వ్యాప్తి చెంది ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో పాటు మరో 20 మంది వాంతులు, విరేచనాలతో ఆసుపత్రి పాలై చికిత్స పొంది ఇళ్ళకు వచ్చిన విషయం విదితమే. ఈ ఘటనతో గ్రామీణ మండలంలోని నాయకులు, అధికారులు అప్రమత్తమయ్యారు. దీనిలో భాగంగానే సోమవారం కృష్ణా నదీ తీరానున్న తంగెడ గ్రామంలో వాటర్ ట్యాంకులు, వాటి చుట్టూ పరిసరాలను శుభ్రం చేశారు. పూడిక తీసి కాల్వలు బాగు చేశారు. సున్నం, బ్లీచింగ్ చల్లారు. దోమల నివారణకు మందును కాల్వల్లో పిచికారి చేశారు. ఎంపీడీవో రామకృష్ణ, ఈఓపీఆర్డీ గుప్తా, ఆర్ డబ్ల్యూ ఎస్ విభాగం ఏఈ అంగడి సోమయ్య, పంచాయతీ కార్యదర్శి కంచర్ల సంగీతరావు తదితరులు పర్యవేక్షించారు.

## వైభవంగా కార్తీక మాస పూజలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక శ్రీ చంద్ర మౌళీశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు జూనూతల ప్రశాంత్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముందుగా భక్తులు సాగర్ కృష్ణా జలాశయంలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు జూనూతల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## స్వామివార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే



విశాలాంధ్ర-అమరావతి : కార్తీక సోమవారం సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్ర కృష్ణా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యూలైన్ల ద్వారా శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కార్తీక సోమవారం సందర్భంగా స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలవకుండా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి అమరావతి సీఐ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.

# రైతులకు పెట్టుబడి సాయం అందించాలి: యార్లగడ్డ

విశాలాంధ్ర-మంగళగిరి : ఖరీఫ్ సీజన్‌లో రాయలసీమ జిల్లాలలో కరువు పరిస్థితి మరో పక్క కోస్తా తీర ప్రాంత జిల్లాలో భారీ వర్షాలు వరదలు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి అందిస్తానన్నా రూ.20 వేలను వెంటనే అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజక వర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం రైతు సంఘం సమితి రాష్ట్ర పిలుపులో భాగంగా మంగళగిరి మండలం చిన్న కాకాని గ్రామంలో సచివాలయంలో కార్యదర్శులకు రైతు సమస్యల పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం విధానాల వలన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై సుమారుగా రూ.2.45 లక్షలు రుణం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో సుమారు 12 లక్షల ఎకరాలలో రైతాంగం పంటలు వేయలేకపోయారన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసిందని, రబీ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం అందజేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత రబీ సీజన్‌లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గత ఐదు సంవత్సరాలుగా అటకెక్కిందని, ఈ దశలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు అభినందనీయమని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిగా అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్‌లో కేటాయించి సాగు నీటి రంగ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్నకాకాని గ్రామ సీపీఐ కార్యదర్శి కటారి జేసుదాస్, ముద్రబోయిన శీను, పొదిలి మరియదాసు, పత్తిపాటి బాలస్వామి, కటారి భూషణం, కుక్కమళ్ళ రాంబాబు, జగ్గవరపు గోపాలరావు, దేవరపల్లి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో వినతిపత్రాల సమర్పణ

విశాలాంధ్ర-పెదకాకాని : ఆంధ్రప్ర దేశ్ రైతు సంఘం రాష్ట్ర పిలుపు మేరకు సోమవారం మండలంలోని పెదకాకాని, వెనిగండ్ల, అవతవర పాడు, కొప్పురావూరు, కంతేరు, నంబూరు గ్రామాలలోని గ్రామ సచి వాలయాలలో వినతిపత్రాలు సమర్పిం చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించి అధి కారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు రైతులు ఖాతాలో జమ చేయడం జరగలేద న్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబం అప్పుల ఊబిలో కూరుకుపోయి రైతు సతమతమవుతున్నాడని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాయలసీమ జిల్లాలలో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీరా ప్రాంత జిల్లాలలో భారీ వర్షాలు వరదలు రావటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతుకు పెట్టుబడి సాయం రూ.20 వేలు వెంటనే ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 40 వేలకు పైగా ఉన్న చెరువుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధికంగా 24 వేలకు పైగా చెరు వులను అనేక సంవత్సరాలుగా ఆక్రమణలకు గురైన చెరువుల పునర్జీవనానికి ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిటికీ ప్రభు త్వం పంటల భీమా సొమ్ము ప్రభు త్వమే భరించి రైతాంగాన్ని ఆదుకో వాలని డిమాండ్ చేశారు, ఈ సమస్యల పరిష్కారానికి 11వ తేదీన మండల కార్యాలయాల వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాగిరెడ్డి, బసవ రెడ్డి, చంద్రశేఖర్, శంకర్ రెడ్డి, బాజీ, భవాని, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మాటకు కట్టుబడటం చంద్రబాబు నైజం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మాచర్ల: ఇచ్చిన హామీలకు కట్టుబడి మాట నిలబెట్టుకోవడం చంద్రబాబు నైజం అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం మాచర్ల పురపాలక సంఘ కార్యాలయంలో దీపం పథకం-2 కింద గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. గత ప్రభుత్వంలో జగన్ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి రూ.10 లక్షల కోట్లు రాష్ట్రానికి అప్పు మిగిల్చాడన్నారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమం అభివృద్ధి సమదృష్టితో చూస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాల హామీలలో భాగంగా దీపావళి పండగకు దీపం పథకం 2ను చంద్రబాబు ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఇతర దేశాలలో పర్యటించి పారిశ్రామికవేత్తలను ఆకర్షించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, టౌన్ సెక్రటరీ దుర్గారావు, కమిషనర్ వేణుగోపాల్, మెప్మా అధికారి సుధాకర్, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటళ్లు వసూలు చేసే రుసుమును ప్రదర్శించాలి

## డీఎంహెచ్ఓ ఆదేశం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి ప్రైవేట్ హాస్పిటల్స్ అందజేయు వివిధ సేవలకు వసూలు చేస్తున్న రుసుమును తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ రూమ్ వద్ద ప్రదర్శించాలని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. అలాగే హాస్పిటల్స్‌లో పని చేయు వివిధ విభాగాల డాక్టర్ల పేర్లు రిజిస్ట్రేషన్ నెంబర్‌తో సహా ప్రదర్శించాలన్నారు. అల్లోపతి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, స్కానింగ్ మిషన్ ఉన్న యెడల దాని రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఆన్‌లైన్‌లో రుసుము చెల్లించి సర్టిఫికెట్లను రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. స్కానింగ్ మిషన్ ఉన్నట్లయితే దానికి సంబంధించిన 'గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరము' అను బోర్డులను స్కానింగ్, వెయిటింగ్, రిసెప్షన్ రూమ్‌ల నందు తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. జిల్లా అధికారుల తనిఖీలలో పై నియమాలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై అల్లోపతిక్ ప్రైవేట్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు.

## ఉన్మాదుల్లా దాడులకు తెగబడుతున్న వైసీపీ నేతలు : ఆళ్ల హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అధికారాన్ని కోల్పోయినా వైసీపీ నేతలు తమ అరాచకాలను మాత్రం ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు సృష్టించిన విధ్వంసాలను, అరాచకాలను, దాష్టికాలను భరించలేని ప్రజలు గత ఎన్నికల్లో ఆ పార్టీకి ఘోర పరాజయాన్ని చవి చూపించినా వారికి బుద్ధి రాలేదని విమర్శించారు. వైసీపీ నేతలు ఉన్మాదుల్లా దాడులకు తెగబడుతున్నారంటూ మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చిన్న చిన్న కారణాలకే విచక్షణ రహితంగా కత్తులతో దాడులు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. మరోవైపు వైసీపీ పేటీమ్ బ్యాచ్ సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లపై , వారి కుటుంబ సభ్యులపై అసభ్యకరంగా పోస్టులు పెడుతూ పైశాచికత్వం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సతీష్ కుమార్ ను ఆళ్ళ హరి కోరారు.

## సుమన్‌ను కలిసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-నూజెండ్ల: ప్రకాశం జిల్లా త్రిపురాంతకం అమ్మవారిని దర్శించుకొని వస్తున్న ప్రముఖ హీరో సుమన్‌ని నూజెండ్ల మండలం టీడీపీ నాయకులు నూజెండ్ల మాజీ సొసైటీ అధ్యక్షులు గంగినేని బాబు ఆధ్వర్యంలో సోమవారం మర్యాదాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకి దుశ్శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. టీడీపీ నాయకులు పొట్ల రాధాకృష్ణమూర్తి, లగడపాటి సూరి, సర్పంచ్ మేదరమట్ల పవన్, కొమ్మా శ్రీను తదితరులు ఉన్నారు.

## ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గడ్డిపాడు స్టాండ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ది గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) గడ్డిపాడు ఆటో స్టాండ్ యూనియన్ నూతన కమిటీ, సమితిని గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో సోమవారం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా మాతంగి మల్లేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా దుండి దుర్గారెడ్డి, సెక్రటరీగా సంకూరు సందీప్, జాయింట్ సెక్రెటరీగా నాగరాజు, కోశాధికారిగా జ్యోతుల యేసు బాబు, కమిటీ మెంబర్లుగా గేరా రత్నం, సంకూరు విజయ్, జొన్నలగడ్డ రత్నకుమార్, నాగిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ది గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కోట మాల్యాద్రి, నగర అధ్యక్ష, కార్యదర్శులు కూరాకుల రాంప్రసాద్, మంగా శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఈ-చలానా రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ అదుపు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఏదైనా సమస్యలు ఏర్పడితే యూనియన్ అండదండలుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ముళ్ల పొదలు తొలగింపు

విశాలాంధ్ర-అమరావతి : శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు సోమవారం అమరావతి మండల పరిధిలోని పొందుగల గ్రామంలో గ్రామ స్మశాన రోడ్డు స్మశాన స్థలంలో పెరిగిన ముళ్ల పొదలను ప్రొక్లైన్ ద్వారా తొలగించారు. టీడీపీ జిల్లా నాయకుడు భవిరిశెట్ట వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వయోలిన్, వేణువు విద్వాంసునికి సన్మానం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఎం ఎస్ బి స్మారక సంస్థ, కెవిబి కళా సంస్థ, తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో కౌతా పూర్ణానందం కళావేదికపై ప్రముఖ వయోలిన్, వేణువు విద్వాంసులు ఎం వి కామేశ్వరరావు(72)కు సత్కారం జరిగింది. చింతకాయల చిట్టిబాబు కె.వి బ్రహ్మానందం లు పర్యవేక్షించారు. ముఖ్య అతిథిగా అమ్ముల ఎస్ ప్రసాద్, గౌరవ అతిథిగా ఇంద్రకీలాద్రిశర్మ లు మాట్లాడుతూ లలిత కళలలో సంగీతం వేదవిద్య అని రాణించటానికి తపనతో కూడిన సాధన అవసరమని ఆ విధమైన సాధనతో గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి కామేశ్వరరావుని సన్మానించుకోవడం ఎంతో సముచితమన్నారు.

### రక్తిగా సాగిన కామేశ్వరరావు వేణుగాన కచేరి...

అదే వేదికపై సన్మాన గ్రహీత వేణుగాన కచేరి వాగ్గేయకారుల కృతులు, కీర్తనలతో స్వరసుధను పంచుతూ శ్రోతల హర్షధ్వానాలందుకుంది. వీరికి వయోలిన్ తో హేమాద్రి చంద్రకాంత్, మృదంగంతో జి.ఎస్ రాజు సహకరించారు. తదుపరి అదే వేదికపై జరిగిన సినీ సంగీత విభావరిలో స్వాతి, నాగమణి, డేవిడ్ రాజు, అయ్యప్పన్ తదితరులు పలు చిత్రాలలోని పాటలను రస రమ్యంగా పాడి వినిపించారు.

## షూటర్ అక్షయా కు ప్రశంసలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఇటీవల రాజమండ్రి లో జరిగిన ఏపీ స్టేట్ 68వ స్కూల్ గేమ్స్ అండర్ 17 బాలికల 10 మీటర్ల రైఫిల్ పిస్టల్ విభాగంలో ఎస్. ఆర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుచున్న అక్షయా దాయం అద్భుతమైన ప్రతిభ కనుబరిచి బంగారు పతకం కైవసం చేసుకొన్నదని ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి తెలిపారు.అక్షయా తడిగడప లోని ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ డైరెక్టర్ మరియు చీఫ్ కోచ్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వర రావు దగ్గర సాధన చేస్తున్నది. అక్షయా బంగారు పతకం సాధించటం పట్ల ఎస్. ఆర్ కళాశాల చైర్మన్ వరదా రెడ్డి, డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్, కోర్ డీన్ అరవింద్, డీన్ శంకర్ రావు, జోనల్ ఇంచార్జి కృష్ణారావు, యాజమాన్యం అభినందనలు తెలిపారు.

## శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్ లో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ లింగ్విస్టిక్స్ ల్యాబ్ ఏర్పాటు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బెంగుళూరులోని శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్, బెంగుళూరులోని గార్డెన్ సిటీ యూనివర్సిటీతో కలిసి 'శామ్‌సంగ్ స్టూడెంట్స్ ఎకో సిస్టమ్ ఫర్ ఇంజినీర్డ్ డేటా ల్యాబ్'ని ఏర్పాటు చేసింది. తద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు ఏఐ, ఎంఎల్, డేటా ఇంజినీరింగ్ ప్రపంచంలోకి ప్రవేశించడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. శామ్‌సంగ్ ఇప్పటికే రెండు ల్యాబ్‌లు కర్ణాటకలో, రెండు ల్యాబ్‌లు తమిళనాడులో ప్రారంభించింది. ఏఐ, డేటా సంబంధిత ప్రాజెక్ట్‌ల లో 400 కంటే ఎక్కువ మంది విద్యార్థులను నిమగ్నం చేసింది. "గార్డెన్ సిటీ యూనివర్సిటీతో మా వ్యూహాత్మక భాగస్వామ్యం మా ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకెళ్ళడంలో భాగంగా, భారతదేశం కోసం వినూత్న ఉత్పత్తులను రూపొందించడంలో కొత్త అవకాశాలను అన్వేషిస్తుంది" అని ఎస్ఆర్ఐ-బి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మోహన్ రావ్ గోలి పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ స్వీకరించారు.మీకోసం కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కోర్టు దిక్కరణ కేసుల్లో జాప్యం చేయరాదని, వకాలత్‌లు దాఖలు చేయడంలో జాప్యం చేయడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులను మందలించి మరల పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. గుడివాడ బేతవోలుకు చెందిన దివ్యాంగ బాలిక కృష్ణశ్రీ, బందరు మండలం తుమ్మలచెరువుకు చెందిన దివ్యాంగ బాలిక తలుపుల అక్షరకు వికలాంగుల పింఛన్ రూ 6వేలు వస్తున్నాయని, లేవలేని స్థితిలో ఉన్న వీరికి పెంపుచేసిన 15వేల రూపాయల పింఛను మంజూరు చేయాలని కోరుతూ తల్లి తండ్రులు అర్జీలు సమర్పించారు. మెడికల్ వెరిఫికేషన్ చేయించి అర్హత మేరకు పెంపు చేసిన పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో ప్రభుత్వం స్వీకరించిన భూములకు నష్టపరిహారం బకాయిలు చెల్లించాలని కోరుతూ ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామస్తులు అర్జీలు సమర్పించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, డిఆర్ఓ ఇన్చార్జ్ శ్రీదేవి, బందరు ఆర్డీఓ స్వాతి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. గడువులోపు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ డా. గీతాబాయి, డీఎస్ఓ పార్వతి, డిపిఓ అరుణ, డిఎం సివిల్ సప్లై సృజన, డ్వామా పిడి శివప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటల్ పాఠశాలల్లో ఎస్.ఏ-2 పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 8వ తారీఖు వరకు జరిగేసెల్ఫ్-ఎసెస్మెంట్ మోడల్ పేపర్-2(ఎస్. ఏ-2) పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలి రోజు సంస్కృతం పరీక్షలనుకూచిపూడి శ్రీ సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు గుంటూరు వెంకట సత్య ప్రసాద్ పర్యవేక్షణలో177 మంది, పెదముత్తేవి శ్రీ లక్ష్మీపతి స్వామి విద్యా విహార్ సంస్కృతోన్నత విద్యాలయం లో ప్రధానోపాధ్యాయురాలు కే మాధవి పర్యవేక్షణలో 90 మంది ఈ పరీక్షలు రాస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా బుధవారం నుంచి మండలంలోని అన్ని పాఠశాలల్లో ఎస్. ఏ-2పరీక్షలునిర్వహించనున్నట్లు ఎంఈఓ-2 శ్రీలక్ష్మి తెలిపారు

## చల్లపల్లిలో చురుకుగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా సాగుతోంది. స్థానిక లయన్స్ కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం ప్రత్యేక శిబిరం ఏర్పాటుచేసి సభ్యత్వాలను నమోదు చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ పైడిపాముల కృష్ణకుమారి, షేక్ నబీఖోరి, నేతలు నిడమానూరి దిలీప్ కుమార్, మోర్ల ప్రసాద్, రావి చిట్టి, బోలెం నాగమణి, షేక్ సిలార్, తాతా ప్రదీప్, వాసిరెడ్డి రాకేష్, మోర్ల శివ తదితరులు పాల్గొన్నారు. సభ్యత్వ నమోదుతోపాటు ఎమ్మెల్సీ ఓటు నమోదు సైతం జరిగింది.

### ఎన్ సిసి విద్యార్థులతో ట్రాఫిక్ అవగాహన

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి లోని వెటర్నరీ కళాశాల లో సోమవారం ఎన్ సిసి విద్యార్థులచే ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారి ఎన్ సి సి విద్యార్థులు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భాష పెద్దిరాజు ట్రాఫిక్ నియమాలు గురించి వివరించారు.

## టెట్ ఫలితాలలో 'ప్రతిభ' కోచింగ్ సెంటరుకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: జులై నెలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టెట్- 2024 ( టీచర్ ఎలిజిబిలిటీ టెస్టు ) పరీక్షా ఫలితాలలో నగరంలోని ప్రతిభ కోచింగ్ సెంటర్ విద్యార్థిని కె.వి.దుర్గా భవానీ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు సంస్థ డైరెక్టర్ జంపాన సుధాకర్ తెలిపారు. లబ్బీపేటలోని సంస్థ కార్యాలయంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన దుర్గా భవానీ అభినందన సభ సోమవారం సాయంత్రం జరిగింది. ఈసందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న టెట్, డియస్సీ, ఇతర ఉపాధ్యాయ పరీక్షలు, గ్రూప్ పరీక్షల్లో తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటుతున్నారన్నారు. సోమవారం విడుదలైన టెట్ - 2024 ఫలితాలలో తమ విద్యార్థి కె. వెంకట దుర్గా భవానీ హాల్ టికెట్ నెంబర్ ( టిఇటి7240366) 150 మార్కులకుగాను 148.36 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. అదే విధంగా 140పైన మార్కులు 16 మంది విద్యార్థులు, 130పైన మార్కులు 43 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. 2024 ఫిబ్రవరి టెట్లో కూడా విజయవాడ ప్రతిభ కోచింగ్ సెంటర్ నుండి మొదటి ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ప్రతి ఏటా విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది సమాజంలో మంచి వ్యక్తులను తయారుచేసే గురువు స్థానంలోతమ విద్యార్థులు ఉండటం ఆనందంగా ఉందని తెలిపారు. చక్కని ప్రణాళిక, నిత్యం పుస్తక పఠనం, కష్టపడి చదివితే ఎవరైనా టెట్లోనూ, డియస్సీలోనూ మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు.

## పల్లె పండుగలో సీసీ రహదారి నిర్మాణం



విశాలాంధ్ర-చల్లపల్లి : పల్లె పండుగలో భాగంగా స్థానిక గౌడబజారులో సీసీ రహదారి నిర్మాణం జరిగింది. ఎంజీఎన్ఆర్జీఎస్ నిధులు రూ. 10లక్షలతో 203 మీటర్ల మేర సీసీ రహదారి నిర్మాణపు పనులను ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ బి.శ్రీనివాసరావు, కార్యదర్శి పివి.మాధవేంద్రరావు, టీడీపీ నేతలు షేక్ నబీఖోరి, మోర్ల శివ, స్థానిక పెద్దలు వేముల శేషగిరిరావు, వేముల అర్జునరావు, వేముల సాంబయ్య, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.